


మధ్యయుగ భారతదేశ చరిత్ర

www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragna71@gmail.com

బుధవారం 20 డిసెంబర్ 2023 పేజీలు 12





# కరెంట్ అఫైర్స్





General English ★ SI of POLICE Previous Paper ★ మెంటల్ ఎబిలిటి



భారత సమాజం



జనరల్ సైన్స్



ఎకానమి

APPSC, TSPSC
గ్రూప్-1, 2
ఇండియన్ హిస్టరీ

# మధ్యయుగ భారతదేశ చరిత్ర- కాన్సెప్ట్ బేస్డ్ ప్రశ్నలు

**1. మొగలాయిల రాజ్యంలో పేరుపొందిన రాజవంశానికి చెందిన ఇద్దరు కవియిత్రులు ఎవరు?**
1. గుల్‌బదన్ బేగం, జేబున్నిసాబేగం
2. జోథ్‌బాయి, జహీరాబేగం
3. రోషనార్, జహనారా
4. మెహరున్నీసాబేగం, అర్జుమండ్ భానుబేగం

**2. చివరి మొగల్‌రాజుగా రెండో బహదూర్‌షాని చెపుతారు. అయితే రెండో బహదూర్ షా కుమారుడు ఫకీరుద్దీన్‌ను రెండో బహదూర్‌షా అనంతరం వారసుడిగా గుర్తించినది?**
ఎ. లార్డ్ కానింగ్ బి. డల్‌హౌసీ
సి. విలియం బెంటింగ్ డి. లార్డ్ వెల్లస్లీ

**3. ఔరంగజేబు ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వంలో వీరు లేరు?**
ఎ. రాజపుత్‌లు బి. పఠానులు
సి. మరాఠులు డి. వీరెవరూ కాదు.

**4. ఈ క్రింది వానిలో మొగల్ రాజులు, వారు ఆక్రమించుకున్న ప్రాంతాల విషయంలో నిజం అయినది?**
ఎ. ఔరంగజేబు – బీరార్
బి. షాజహాన్ – బీజాపూర్, గోల్కొండ
సి. అక్బర్ – అహ్మద్‌నగర్
డి. జహంగీర్ – కాంగ్రా

**5. రెండో బహదూర్‌షాతో పాటుగా రంగూన్‌లో సమాధి అయిన అతని భార్య పేరేది?**
ఎ. జీనత్ మంగల్ బి. హైదర్‌మహల్
సి. ముంతాజ్ మహల్ డి. హవామహల్

**6. తఖత్-ఇ-తవుస్ సింహాసనాన్ని (నెమలి సింహాసనం) 1739లో ఇండియా నుండి తరలించుకుపోయింది?**
ఎ. అహ్మద్ షా అబ్దాలి, ఆఫ్గన్ వీరుడు
బి. నాదిర్షా, ఇరాన్ వీరుడు
సి. చెంఘిజ్ ఖాన్, మంగోల్ వీరుడు
డి. తైమూర్, సమర్ఖండ్ వీరుడు

**7. నూతన మత స్థాపనకు అక్బర్ నిర్మించుకున్న విలాసవంతమయిన భవంతి**
ఎ. దివాన్-ఇ-ఖాస్ బి. దివానీ-ఇ-ఆమ్
సి. ఫతేపూర్ సిక్రి డి. ఇబాదత్ ఖానా

**8. 'మీర్ బక్షి' మొగలుల కాలంలో ఏం చేసేవాడు?**
ఎ. ఇంటలిజెన్స్
బి. విదేశీ వ్యవహారాలు
సి. మిలటరి డి. ఆర్థికం

**9. మొగల్ రాజ్య పతన కాలంలో జాట్‌లందరినీ ఏకం చేసి పోరాడిన యోధుడు?**
ఎ. రతన్ సింగ్ బి. అమర్‌సింగ్
సి. సూరజ్‌మల్ డి. సూరజ్ కుండ్

**10. బ్రిటీషర్స్‌కి బెంగాల్‌లో వ్యాపారం చేసుకోవటానికి అనుమతిని ఇచ్చినది ఫరూఖ్ సియర్ కాగా అది ఏ సంవత్సరం**
ఎ. 1756 బి. 1717
సి. 1650 డి. 1696

**11. హిందీభాషలో గీతాలను నిర్మాణం చేసిన మొగలాయి రాజు?**
ఎ. జహంగీర్ బి. అక్బర్
సి. షాజహాన్ డి. బాబర్

**12. అక్బర్ ఆస్థానంలో పేరుగాంచిన కవి?**
ఎ. తులసీదాస్ బి. బీర్బల్
సి. అబుల్ ఫజల్
డి. అబ్దుల్ రహీం ఖానా ఇ ఖానాన్

**13. నవరత్నాలనే తొమ్మిదిమంది ముఖ్యమయిన మంత్రులను తన ఆస్థానంలో ఉంచుకొని గౌరవించినది**
ఎ. అక్బర్ బి. బాబర్
సి. జహంగీర్ డి. షాజహాన్

**14. ఏయుద్ధంలో చివరగా షేర్షా చేతిలో ఓడిన హుమాయున్ భారతదేశంనుండి విడిచి పర్షియా (ఇరాన్) పారిపోయాడు?**
ఎ. గోగ్రా బి. చందేరీ
సి. కనోజ్ (1540) డి. చౌసా

**15. మొగలులు-మరాఠుల మధ్య చక్కటి సఖ్యత, సమన్వయాన్ని సాధించిన మొగల్ రాజు**
ఎ. ఔరంగజేబు బి. షాజహాన్
సి. జహంగీర్ డి. అక్బర్

**16. మొగలాయి ఔరంగజేబు తన 88వ ఏట 1707లో మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్‌లో చనిపోయాడు. తన సమాధి ఓపెన్ ఎయిర్ గ్రేవ్(తెరచి ఉంచిన సమాధి) ఇది కుల్దాబాద్ వద్ద ఒక సూఫీ సన్యాసి సమాధి ప్రక్కన ఉంది. కాగా ఆ సూఫీ బాబా పేరేమి?**
ఎ. షేక్ బుర్హాముద్దీన్ ఘరీబ్
బి. బహువుద్దీన్ జకారియా
సి. నిజాముద్దీన్ ఔలియా
డి. గేసుదరాజ్

**17. 1582లో అక్బర్ ప్రవేశపెట్టిన దీన్-ఇ-ఇలాహి మతాన్ని అంది పుచ్చుకున్న ఏకైక హిందువు?**



ఎ. రాణా ప్రతాప్ బి. బీర్బల్ (మహేష్ దాస్)
సి. రతన్ సింగ్ డి. రాణా సంగా

**18. ఈ క్రింది వానిలో అక్బర్ చేత నిర్మాణం కాని కోట ఏది?**
ఎ. గ్వాలియర్ కోట బి.అలహాబాద్
సి. ఆగ్రాకోట డి. లాహెూర్ కోట

**19. మొగలుల రాజధానిని ఆగ్రా నుండి ఢిల్లీకి మార్చినది**
ఎ. జహంగీర్ బి. ఔరంగజేబు
సి. షాజహాన్ డి. బహదూర్ షా

**20. 1600 డిసెంబర్ 31న ఇంగ్లీష్ ఈస్టిండియా కంపెనీ ఏర్పడినపుడు, భారతదేశాన్ని పాలిస్తున్న మొగల్ రాజు**
ఎ. జహంగీర్ బి. అక్బర్
సి. హుమాయున్ డి. ఔరంగజేబు

**21. మొగలుల చిత్రకళ మరియు పెయింటింగ్స్‌లో గుర్తించని థీమ్ ఏది?**
ఎ. పుష్పాలు, మొక్కలు
బి. వేటాడే దృశ్యాలు
సి. రాజుల చిత్తరువులు
డి. ముస్లీం మతానికి చెందిన చిత్రాలు

**22. పోర్చుగీసులను హుగ్లీ రేవు నుండి పదివేల మంది ఫిరంగి దళంతో తరిమి తరిమి కొట్టిన మొగల్ రాజు?**
ఎ. షాజహాన్ బి. అక్బర్
సి. ఔరంగజేబు డి. జహంగీర్

**23. అత్యంత తెలివైన రెవిన్యూ ఆఫీసర్ రాజా తోడర్‌మల్ ఎవరి వద్ద సేవలందించడం జరిగింది?**
ఎ. షేర్షా సూరి బి. ఔరంగజేబు
సి. హుమాయున్ డి. జహంగీర్

**24. పాండిత్యంలో రాజు (పండిత్ రాజ్) అని షాజహాన్‌చే సంస్కారం అందుకున్న ప్రముఖ కవి?**
ఎ. జగన్నాధ పండిత రాయలు
బి. జస్ రాజ్
సి. రసగంగా ధర డి. బసంత్

**25. మొగలాయిల కాలంలో ముహతసిబ్స్ ఎవరు?**
ఎ. పబ్లిక్ విపణి వీధుల్లో, వ్యాపారాలలో, ప్రజలలో ఇస్లామిక్ షరియత్ అమలు జరిగేటట్లు పర్యవేక్షించేవారు
బి. మొగలుల మిలటరీ పర్యవేక్షకులు
సి. రాయల్ బాడీ గార్డ్స్
డి. అంత:పురంలో రాణుల అవసరాలు తీర్చేవారు.

**26. జాత్ మరియు సవార్, చౌత్ మరియు సర్దేశ్‌ముఖి మధ్యన తేడాని గుర్తించండి.**
ఎ. ఇవి రెండూ పన్నులకి చెందిన పదాలు
బి. ఇవి రెండూ సైన్యానికి చెందిన పదాలు
సి. వీనిలో జాత్, సవార్‌లు శివాజీ వసూలు చేసిన పన్నులు
డి. వీనిలో జాత్ సవార్ మున్సబ్‌దారీ విధానంలో గ్రేడ్లు కాగా చేత్-సర్దేశ్‌ముఖిలు శివాజీ పొరుగు ప్రాంతాల నుండి వసూలు చేసిన పన్నులు.

**27. 1564లో మొగలాయిలతో పోరాడుతూ గర్హా కటింగ్ వద్ద ప్రాణాలు కోల్పోయిన చందేల రాజపుత్ రాణి**
ఎ. దుర్గవతి మాధవి(కిరాత్ రాయ్ బిడ్డ)
బి. పద్మినీ సి. రాణీ పద్మావతి
డి. కర్ణదేవి రాణి

**28. ఇక్బాల్‌నామా జహంగీరిని రచించిన పర్షియన్ కవి?**
ఎ. మొతంబ్ ఖాన్ (ఛేబ్లచమ ఱ్లయ)
బి. మహ్మద్ అమీన్ ఖాజా
సి. అబ్దుల్ హమీద్ డి. ఇనాయత్ ఖాన్

**29. మొగలుల రాజ్యంలోని అనేక మతశాఖల గురించి వర్ణించిన గ్రంథం ఏది?**
ఎ. డబిస్తాన్-ఇ-మజహిబ్
బి. మాసిర్-ఇ-జహంగీర్
సి. ముంతఖాబ్-ఉల్-లుబాబ్ డి. వాఖియత్

**30. ఆస్థాన చరిత్రకారుడిగా షాజహాన్ కాలంలో నియమించినది**
ఎ. అబ్దుల్ హమీద్
బి. మహ్మద్ అమీన్ ఖాజ్వి
సి. మహ్మద్ వారియస్
డి. మొహిసిన్ ఫని

**31. అనేక న్యాయగ్రంథాలను క్రోడీకరించిన మొగల్ చక్రవర్తి ఎవరు?**
ఎ. షాజహాన్ బి. జహంగీర్
సి. బాబర్ డి. హుమాయున్

**32. తల్లితో అంతర్యుద్ధాన్ని ఎదుర్కొన్న మొగల్ చక్రవర్తి ఈ క్రింది వానిలో ఎవరు?**
ఎ. జహంగీర్ బి. ఔరంగజేబు
సి. షాజహాన్ డి. అక్బర్

**33. మొగలులు కీలకమయిన కాందహార్‌ని కోల్పోయినది ఎవరి కాలంలో**
ఎ. షాజహాన్ బి. జహంగీర్
సి. అక్బర్ డి. బాబర్

**34. అక్బర్ ఎంతో ఇష్టపడి, కష్టపడి నిర్మించుకున్న అతని కలల నగరం ఫతేపూర్ సిక్రిని తాను శాశ్వతంగా వదులుకోవలసి వచ్చింది ఎందుకు?**
ఎ. దారిదోపిడీ దొంగల భయం వల్ల
బి. భరింపరాని పడమటి శాంభరాల వల్ల
సి. జ్యోతిష్యకారుల బలమైన ఆటంకం వల్ల
డి. నీటి సౌకర్యం లేకపోవటం వల్ల

**35. ఈ క్రింది వానిలో ఒకటి నాణెం కాదు**
ఎ. శేషగని బి. హస్తగని
సి. జప్త్ డి. మొహర్

**36. గ్రంథాలయపు మెట్లపై నుండి జారిపడి మరణించిన మొగల్ రాజు**
ఎ. బాబర్ బి. 2వ అక్బర్
సి. ఫరూఖ్ సియర్ డి. హుమాయున్

**37. మొగలుల కాలంలో కంకూట్ అనే పదం దేనిని సూచిస్తుంది?**
ఎ. వ్యవసాయానికి అనుగుణమయిన పదం
బి. సైన్యానికి సంబంధించిన పదం
సి. మత గౌరవానికి సంబంధించిన పదం
డి. ఇదో గూఢాచారి దళం

**38. ఈ కింది వానిలో సరైన దానిని గుర్తించుము**
1.హిందీ భాషలో గీతాలను నిర్మాణం చేసిన మొగలాయి రాజు జహంగీర్
2. షాజహాన్ మొగలుల రాజధానిని ఆగ్రా నుండి ఢిల్లీకి మార్చినాడు
3.మొగలులు-మరాఠుల మధ్య చక్కటి సఖ్యత, సమన్వయాన్ని సాధించిన మొగల్ రాజు ఔరంగజేబు
4.అబ్దుల్ రహీం ఖానా ఇ ఖానాన్ అక్బర్ ఆస్థానంలో పేరుగాంచిన కవి
ఎ. 1,2,3 బి. 1,2,3,4
సి. 1,2,4 డి. 2,3,4

**39. ఈ కింది వానిలో షాజహాన్‌కు సంబంధించి సరికాని దానిని గుర్తించుము**
ఎ. షాజహాన్ మొగలుల రాజధానిని ఆగ్రా నుండి ఢిల్లీకి మార్చినాడు
బి.మొగలులు-మరాఠుల మధ్య చక్కటి సఖ్యత, సమన్వయాన్ని సాధించినాడు
సి.నవరత్నాలనే తొమ్మిదిమంది మంత్రులను పోషించాడు.
డి. షాజహాన్ సమాధి ఆగ్రాలోని తాజ్ మహల్ నందు కలదు.

**జవాబులు**
1)ఎ, 2)బి, 3)సి, 4)ఎ, 5)ఎ, 6)బి, 7)డి, 8)సి, 9)సి, 10)బి, 11)ఎ, 12)డి, 13)ఎ, 14)సి, 15)బి, 16)ఎ, 17)బి, 18)ఎ, 19)సి, 20)బి, 21)డి, 22)ఎ, 23)ఎ, 24)ఎ, 25)ఎ, 26)డి, 27)ఎ, 28)ఎ, 29)ఎ, 30)బి 31)సి 32) సి 33)ఎ, 34)డి, 35)సి, 36)డి, 37)ఎ, 38)సి, 39)సి



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

# GENERAL ENGLISH for All Competitive Exams

# Sentence Improvement & Phrase Substitution

**Sentence improvement & Phrase substitution**

In questions relating to phrase substitution, a sentence is given with a part of it made bold. This part contains some error. The candidate is required to substitute this part with the phrases given as options in the answers. Select the phrase that best substitutes the bold part of the sentence, thereby making th sentence grammatically correct. if you find no error in the bold part of the sentence, mark your answer as (E).

**How to solve Questions relating to phrase substitution?**

In most of the competitive examinations, you will find questions relating to phrase substitution. In such questions, a sentence is given in which a part of the sentence in incorrect. Such incorrect part is to be replaced by the other phrase or part, out of the choices given, so that the given sentence becomes grammatically correct. In such questions, there is either some grammatical error or wrong use of verbs in the phrase or some other kind of error. Such error is to be detected and rectified by replacing it by the correct option.

**Phrase/Sentence Improvement**

**Directions:** *Which of the phrases (a), (b), (c) and (d) given below each sentence should replace the phrase printed in bold type to make the sentence grammatically correct? If the sentence is correct as it is, mark(e) as your answer.*

1. **My doctor knew that I would eventually recover and do the kind of work I would be doing before.**
   a) would have been doing
   b) would have done c) had been done
   d) had been doing
   e) No correction required
2. **If you are thinking about investing overseas, isn't make sense to find an experienced guide?**
   a) is it not making b) doesn't it make
   c) does it make d) is it making
   e) No correction required
3. **In addition to enhanced their repution through strategic use of philanthropy, companies are sponsoring social initiatives to open new marks**
   a) of enhancing their reputations
   b) to having enhance their reputations
   c) to enhancing their reputation
   d) to have their reputation enhancing
   e) No correction required
4. **Technology must use to feed the forces of change**
   a) must be used to feed
   b) must have been using to feed
   c) must use having fed
   d) must be using to feed
   e) No correction required
5. **The crime has grown rapidly in Russia since the disintegration of the communist system.**
   a) Rapid crime has grown
   b) Crime has grown rapidly
   c) crimes grow rapidly
   d) Crimes have been rapidly grown
   e) No correction required

**Directions:** *Look at the undermined part of ech sentence. Below each sentence, are given three possible substitutions for the undermined part. If one of them (a), (b), or (c) is better than the undermined part, select that part as your response. If none of the substitutions improves the sentences, choose (d) as your response. Thus a 'no improvement. Response will be signified by the letter (d):*

## English Words used in Britain and America Having the same meaning

| British | American | British | American |
|---|---|---|---|
| 1. Biscuit | Cookie | 17.Junction | Intersection |
| 2. Bonnet | Hood | 18.Lager | Beer |
| 3. Chips | Frenchfries | 19.Lorry | Truck |
| 4. Cooker | Stove | 20.Maize | Corn |
| 5. Crisps | Potato Chips | 21.Paraffin | Kerosene |
| 6. Curriculam Vitae | Resume | 22.Patience | Solitaire |
| 7. Demist | Defog | 23.Paypacket | Payenvelope |
| 8. Dialing Code | Area Code | 24.Postbox | Mailbox |
| 9. Earth | Ground | 25.Petrol | Gas |
| 10.Engaged | Busy | 26.Pudding | Dessert/Sweet |
| 11.Flyover | Overpass | 27.Puncture | Flat |
| 12.Highstreet | Mainstreet | 28.Ring Road | Beltway |
| 13.Hockey | Fieldhockey | 29.Rucksack | Backpak |
| 14.Holidays | Vacation | 30.Saloon | Sedan |
| 15.Jam | Jelly | 31.Tap | Faucet |
| 16.Jug | Pitcher | 32.Trousers | Pants |
| | | 33.Waistcoat | Vest |

6. **Just befor the commencement of the examinatons, the invigilator advised us From copying or indulging in any other malpractices.**
   a) against b) upon
   c) about d) No improvement
7. **The whole country is disappointed over the defeat of the cricket team.**
   a) on b) above
   c) at d) No improvement
8. **If he joins the coaching class so late, I am afraid, it will be hard for him to catch up with the others.**
   a) speed up b) join up
   c) get in line d) No improvement
9. **If a definite cure for cancer is discovered in few years it is unlikely that it will be a simpler or safer affair than that of diabetes**
   a) in some few years
   b) in the next few yearws
   c) after few years d) No improvement
10. **The tourists insured their luggage because they assumed it must be**
    a) will be b) was going to be
    c) might be d) No improvement
11. **By the end of may each year, the agricultural produce comprising wheat and gram goes to the market**
    a) to markets b) to market
    c) into a market d) No improvement
12. **The old man looked with caution before he crossed the busy street.**
    a) cautiously before b) at cautiously when
    c) cautiously when d) No improvement
13. **Maxe haste lest you should not be caught in the storm**
    a) that you should not be
    b) you can be c) you should be
    d) No improvement
14. **The contesting candidates agreed to seek a common platform while canvassing for votes**
    a) have b) share
    c) find d) no improvement
15. **The new bank clerk kicked off a row with a colleague**
    a) Out a b) on to a
    c) up a d) No improvement

**Directions:** *Look at the undermined part of each sentence. Below each sentence, are given three possible substitutions for underlined if one of the alternatives (a), (b), or (c) is better than the underlined part. indicate your response accordingly against the corresponding letter; (a), (b), or (c), if none of the substitutions improves the sentence, indicate (d) as your response. Thus, a 'no improvement' response will be signified by the letter(d)*

16. **Other countries have eradicated this disease ten years, ago**
    a) eradicated b) had eradicated
    c) did eradicate d) No improvement
17. **We were not the wiser for all his effort toi explain the case to use,**
    a) none b) neither
    c) nevertheless d) No improvement
18. **If I stood alone in defence of truth, and the whole word is banded together against me and against truth, I would fight them are**
    a) will be banded b) were banded
    c) banded d) No improvement
19. **During his long discourse, he did not touch that point**
    a) touch upon b) touch on
    c) touch of d) No improvement
20. **He died in the year 1960 at 11 p.m. on 14 july**
    a) on 14 july in the year 1960 at 11 pm
    b) in the year 1960 on 14 july at 11 pm
    c) touch of
    d) No improvement Ans:c
21. **For all our powers of reason and understanding, we kow a little about life's secrets.**
    a) a little of life's secrets
    b) little about life's secrets
    c) nothing about life's secrets
    d) No improvement
22. **you have come here with a view to insult me.**
    a) to insulting me b) of insulting me
    c) for insulting me d) No improvement
23. **This matter admits of no excuse.**
    a) admits to b) admits for
    c) admits d) No improvement
24. **He has not and can never be in the good books of his employer because he lacks honesty,**
    a) has not and cannot be
    b) has not and can never been
    c) has not been and can never be
    d) No improvement
25. **The logic of the Berlin wall already had been undermined but when the news came though that the wall itself had been opened I jumped into a car**
    a) had been undermined already
    b) had already been undermined
    c) had been already undermined
    d) No improvement

**ANSWERS**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1)d | 2)b | 3)c | 4)a | 5)b | 6)a |
| 7)c | 8)b | 9)c | 10)a | 11)a | 12)c |
| 13)b | 14)d | 15)a | 16)a | 17)a | 18)b |
| 19)a | 20)c | 21)b | 22)a | 23)d | 24)c |
| 25)b | | | | | |

KVR Sir, Director,
KVR English Academy
Dilsukh Nagar,
Hyderabad






# విద్య, ఉద్యోగ సమాచారం

**ఏపీపీఎస్సీ గ్రూపు-4 మెయిన్స్ ఫలితాలు విడుదల..**

ఏపీపీఎస్సీ గ్రూప్ 4 మెయిన్స్ ఫలితాలు డిసెంబర్ 13 విడుదలయ్యాయి. పూర్తి వివరాలు ఏపీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు. ఏపీపీఎస్సీ గ్రూపు 4 ఉద్యోగాల భర్తీలో భాగంగా ఆన్‌లైన్ పరీక్ష ద్వారా ప్రాథమికంగా ఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనకు ప్రకటన వెలువడింది. విజయవాడలోని ఏపీపీఎస్సీ కార్యాలయంలో డిసెంబర్ 21న ధ్రువపత్రాల పరిశీలన చేయనున్నారు.

**ఏపీ టెన్త్, ఇంటర్ పరీక్షలు మర్చిలో....**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 2023–24 విద్యా సంవత్సరానికి గానూ నిర్వహించనున్న పదోతరగతి, ఇంటర్ వార్షిక పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. మర్చిలో టెన్త్, ఇంటర్ పరీక్షలు నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు, మార్చి 1 నుంచి 15వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. ఏప్రిల్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ముందుగానే పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించారు. మొత్తం 16 లక్షల మంది విద్యార్థులు టెన్త్, ఇంటర్ పరీక్షలకు హాజరుకానున్నారు. పదో తరగతి విద్యార్థులు 6లక్షల మంది హాజరుకానున్నారు. మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 వరకూ పరీక్షలు జరుగుతాయన్నారు. ఇక ఇంటర్ పరీక్షలు మార్చి 1 నుంచి 15వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయి.

**జనవరి 8న ఎస్ఎస్‌సీ ఎస్సై టైర్-2 పరీక్ష**

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఎస్ఎస్‌సీ ఎస్సై టైర్-2 పరీక్షకు ప్రకటన వెలువరించింది. ఢిల్లీ పోలీసు, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ విభాగంలో ఎస్సై ఉద్యోగాల భర్తీకి సంబంధించి టైర్-2 రాత పరీక్ష జనవరి 8వ తేదీన నిర్వహించనున్నట్లు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ వెల్లడించింది.

**ఎన్ఎంఎంఎస్ఎస్ ప్రాథమిక ఆన్సర్ 'కీ' విడుదల**

తెలంగాణలోని ఎనిమిదో తరగతి విద్యార్థులకు డిసెంబరు 10వ తేదీ నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ స్కీమ్ ఎగ్జామినేషన్ (ఎన్ఎంఎంఎస్–ఎస్) ప్రాథమిక ఆన్సర్ 'కీ' విడుదలైంది. అధికారిక వెబ్‌సైట్ లో ఆన్సర్ 'కీ'అందుబాటులో ఉంచినట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుడు ఎ.కృష్ణారావు తెలిపారు. ఆన్సర్ కీలోని సమాధానాలపై అభ్యంతరాలను డిసెంబరు 22వ తేదీలోపు సమర్పించాలని ఆయన సూచించారు.

**'పరీక్షా పే చర్చా'**

విద్యార్థుల్లో పరీక్షల భయాన్ని పోగొట్టేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రతీయేట 'పరీక్షా పే చర్చా' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. 2024 సంవత్సరానికి కూడా 'పరీక్షా పే చర్చా' రిజిస్ట్రేషన్లు ప్రారంభించినట్లు కేంద్ర విద్యాశాఖ వెల్లడించింది. ప్రధానితో మాట్లాడేందుకు ఆసక్తిగా ఉన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని పేర్కొంది. జనవరి 12 వరకు రిజిస్ట్రేషన్లు చేసుకోవడానికి గడువు విధించింది. ఆరో తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి అవకాశం ఉంటుంది.




**ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్లలో ఉద్యోగాలకు అడ్మిట్ కార్డులు విడుదల..**

దేశవ్యాప్తంగా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్లలో బోధన, బోధనేతర పోస్టుల భర్తీకి సంబంధించి రాత పరీక్ష అడ్మిట్ కార్డులు డిసెంబర్ 14న విడుదలయ్యాయి. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు నమోదుచేసి అడ్మిట్‌కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈఎంఆర్ఎస్ స్టాఫ్ సెలక్షన్ రాత పరీక్షలు డిసెంబర్ 16, 17, 23, 24 తేదీల్లో జరగనుంది. ఈనోటిఫికేషన్ కింద మొత్తం 10,391పోస్టులను భర్తీచేస్తారు. వీటిలో ప్రిన్సిపల్, పీజీటీ, జూనియర్ సెక్రెటేరియట్ అసిస్టెంట్, ల్యాబ్ అసిస్టెంట్, టీజీటీ, హాస్టల్ వార్డెన్ పోస్టులు ఉన్నాయి. నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ (నెస్ట్స్) నియామక చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈఎంఆర్ఎస్ స్టాఫ్ సెలక్షన్ ఎగ్జామ్–2023, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా ఈ పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

**ఏపీ ఇంటర్ విద్యార్థుల పరీక్ష ఫీజు బాధ్యత ప్రిన్సిపల్ దే**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో వందశాతం పరీక్ష ఫీజు కట్టించకపోతే షోకాజ్ నోటీసులతోపాటు, ఇంక్రిమెంట్లు నిలిపివేయాలని ఆర్జేడీలు, జిల్లా వృత్తివిద్యా అధికారులను కార్యదర్శి ఆదేశించారు. దీంతో విద్యా ర్థులు ఫీజు చెల్లించకపోతే తమపై చర్యలు తీసుకోవడం ఏమిటని ప్రిన్సిపాళ్లు ప్రశ్నిస్తున్నారు. కొందరు ప్రవేశాలు పొంది, మధ్యలోనే మానేస్తుంటారనీ, లేదంటే ఇతర కాలేజీలకు వెళ్లిపోతుంటారని అన్నారు. ఇలాంటి వారికి కూడా తమనే ఫీజు కట్టమంటే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ మొదటి ఏడాదిలో 5,29,457 మంది ప్రవేశాలు పొందగా.. వారిలో 23,722 మంది పరీక్ష ఫీజు చెల్లించలేదు. ఇక ద్వితీయ సంవత్సరంలో 4,76,198మంది ప్రవేశాలు పొందగా.. 44,291 మంది పరీక్ష ఫీజు కట్టలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యార్థులు వందశాతం పరీక్ష ఫీజు చెల్లించాలని, చెల్లించని కాలేజీలల్లో ప్రిన్సిపల్ బాధ్యత వహించాలంటూ కార్యదర్శి ఆదేశాలు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది.

**ఆర్‌బీఐ గ్రేడ్ బి ఆఫీసర్ తుది ఫలితాలు విడుదల**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఆఫీసర్ (గ్రేడ్ బి) నియామక ప్రక్రియ తుది ఫలితాలు విడుదలయ్యాయి. ఈ పోస్టులకు ప్రిలిమ్స్ పరీక్ష జులై 9న, మెయిన్స్ పరీక్ష జులై 30వ తేదీల్లో జరిగాయి. దేశవ్యాప్తంగా ఆర్‌బీఐ బ్రాంచిలలో ఉన్న 291 ఆఫీసర్ పోస్టుల భర్తీకి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సర్వీస్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేయగా ప్రిలిమినరీ, మెయిన్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. ఎంపికైన అభ్యర్థులు దేశవ్యాప్తంగా ఉన్న ఆర్‌బీఐ శాఖల్లో విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది.

**ఎయిమ్స్ ఉద్యోగ రాత పరీక్షల అడ్మిట్ కార్డులు విడుదల**

దేశ వ్యాప్తంగా ఉన్న ఎయిమ్స్ సంస్థల్లో మొత్తం 3,036 నాన్ ఫ్యాకల్టీ గ్రూప్ బీ, సీ పోస్టుల భర్తీకి సంబంధించి రాత పరీక్ష తేదీలు విడుదలయ్యాయి. ప్రధాన పరీక్ష కేంద్రాల్లో డిసెంబర్ 18, 20 తేదీల్లో కామన్ రిక్రూట్‌మెంట్ ఎగ్జామినేషన్ ఫర్ ఎయిమ్స్ (సీఆర్ఈ– ఎయిమ్స్) జరగనుంది. ఈ నోటిఫికేషన్ ద్వారా దేశ వ్యాప్తంగా ఉన్న 18 ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లలో మొత్తం 3,036 ఖాళీలు భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో ఐడీ నంబర్, పాస్‌వర్డ్ వివరాలను నమోదు చేసి అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

నాన్ ఫ్యాకల్టీ గ్రూప్ బి, సి పోస్టుల్లో అసిస్టెంట్ ఇంజినీర్, అసిస్టెంట్ లాండ్రీ సూపర్‌వైజర్, అసిస్టెంట్ స్టోర్ ఆఫీసర్, అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, అసిస్టెంట్ డైటీషియన్, ఆడియోలజిస్ట్ అండ్ స్పీచ్ థెరపిస్ట్, బయో మెడికల్ ఇంజినీర్, క్యాషియర్ తదితర పోస్టులు ఉన్నాయి.

**త్వరలో మెగా డీఎస్సీ..**

ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించిన గవర్నర్ తమిళిసై తెలంగాణలో తొలి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని 6 నెలల్లో మెగా డీఎస్సీ ప్రకటిస్తామని తెలిపారు. టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన మొదలైందని వెల్లడించారు.

రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం ఉద్యోగ నియామకాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ క్రమంలోనే మెగా డీఎస్సీ వేసేలా అడుగులేస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కూడా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల తేదీని కూడా పొందుపరిచింది. ఈ నోటిఫికేషన్ కోసం డీఎస్సీ అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో.. తెలంగాణ రాష్ట్రంలో వీలైనంత త్వరగా మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని వీలైనంత త్వరగా అమలు అయ్యేలా కృషి చేస్తానని ప్రొ. కోదండరాం పేర్కొనటం నిరుద్యోగుల్లో హర్షం వ్యక్తమౌతోంది.

**తెలంగాణలో 20,740 టీచర్ ఉద్యోగాలు :**

తెలంగాణ రాష్ట్రంలో 20,740 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్టు విద్యాశాఖ అధికారులు లెక్కగట్టారు. 2022లో ప్రభుత్వం 13 వేల ఖాళీలు భర్తీ చేస్తామని తెలిపింది. ఈ మేరకు 2023లో 5,089 పోస్టుల భర్తీకి డీఎస్సీ నిర్వహణకు సిద్ధమైంది. ఈ క్రమంలో ప్రస్తుతం విద్యాశాఖ ఏయే విభాగాల్లో ఎన్ని ఖాళీలున్నాయనే అంశాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అందించిన నివేదికలో పేర్కొంది.

స్కూల్ అసిస్టెంట్ల పోస్టులు కూడా ఎస్జీటీలకు పదోన్నతులు కల్పించడం ద్వారా 70 శాతం భర్తీ చేయాల్సి ఉంటుందని.. మిగిలిన 30 శాతం ప్రత్యక్ష నియామకం చేపట్టడం ద్వారా భర్తీ చేయాలనే విషయాన్ని సూచించింది. జిల్లా విద్యాశాఖ అధికారులు కేవలం ఐదు జిల్లాలకే ఉన్నారని.. మండల విద్యాశాఖ అధికారుల పోస్టులు 467 ఖాళీగా ఉన్నాయని తెలిపింది. వీటిల్లో ఎన్ని భర్తీ చేస్తారనేది కొత్త ప్రభుత్వం తీసుకునే నిర్ణయాన్ని బట్టి ఉంటుంది.

**టీఎస్‌పీఎస్సీ గ్రూప్-2 రీషెడ్యూలు**

తెలంగాణ గ్రూప్-2 పరీక్షలను ఆగస్టు 29, 30 తేదీల్లో నిర్వహించాలని టీఎస్‌పీఎస్సీ తొలుత భావించింది.




సన్నద్ధతకు సమయం కావాలంటూ నిరుద్యోగుల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు నవంబరు 2, 3 తేదీల్లో పరీక్ష నిర్వహించాలని కమిషన్ రీషెడ్యూల్ చేసింది. అయితే నవంబరు 3 నుంచి అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ చేపట్టడంతో 2024 జనవరి 6, 7 తేదీల్లో పరీక్షలు జరపాలని రీషెడ్యూల్ చేశారు. అయితే తాజాగా టీఎస్పీయస్సీ బోర్డును ప్రక్షాలన చేసిన సర్కార్ కొత్త బోర్డు ఏర్పాటు తరువాతే పరీక్షలు నిర్వహించాలని యోచిస్తోంది. ఈ నేపథ్యంలో జనవరిలో జరిగే గ్రూప్ 2 పరీక్ష మరోమారు రీషెడ్యూలు చేయాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు టీఎస్‌పీఎస్సీ పరీక్షలన్నీ రీషెడ్యూల్ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ ప్రకారం రిక్రూట్‌మెంట్ చేసే అవకాశం ఉంది. త్వరలో కొత్త పరీక్ష తేదీలు ప్రకటించే అవకాశం ఉంది. గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–3లను మళ్లీ నిర్వహించే అవకాశం ఉంది.

**పోలీస్ నియామక ప్రక్రియను వెంటనే చేపట్టాలి**

పోలీస్ నియామక ప్రక్రియను వెంటనే చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోలీస్, వైద్య ఆరోగ్య శాఖలో నియామకాలపై డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో 'ఉద్యోగ నియామకాలను అత్యంత పారదర్శకంగా, ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియామకాల ప్రక్రియలో ఉన్న లోటు పాట్లు, వాటిని అధిగమించే అంశాలపై సవివరమైన నివేదిక ఇవ్వాలని అధికారులను సీఎం ఆదేశించారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు జరిగిన ఉద్యోగ నియామకాలపై కూడా నివేదిక ఇవ్వాలని, సాధ్యమైనంత త్వరగా పోలీస్ ఉద్యోగ నియామకాల ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు.

**పోలీసు, ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలకు రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు**

విధి నిర్వహణలో తీవ్ర పని ఒత్తిడి, ఎక్కువ సమయం విధులు నిర్వహించే పోలీస్, ఆర్టీసీ ఉద్యోగుల పిల్లల విద్య కోసం ప్రత్యేక శ్రద్ధ చూపే అంశంపై సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. పోలీస్ ఉన్నతాధికారుల నుండి కానిస్టేబుల్ వరకు, ఆర్టీసీలో ఉన్నతాధికారుల నుండి కండక్టర్, క్రింది స్థాయి ఉద్యోగుల పిల్లలకు ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటుచేసేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. కోరుకొండ సైనిక్ స్కూల్ మాదిరిగా ఈ పాఠశాలు ఉండాలన్నారు. ఉత్తర, దక్షణ తెలంగాణాలో ఈ పాఠశాలలు ఏర్పాటు చేసేందుకై తగు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

**హోమ్ గార్డుల నియామకాలు**

పోలీస్ శాఖలో గత ఏడెనిమిదేళ్లుగా హోమ్ గార్డుల నియామకాలు లేవని, పోలీస్ శాఖలో మరింత సమర్థవంతంగా సేవలు ఉపయోగించుకునేందుకై వెంటనే హోమ్ గార్డుల నియామకాలను చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి డీజీపీని ఆదేశించారు. హోమ్ గార్డుల ఆరోగ్యం, ఆర్థిక, వైద్య అవసరాలు తీరేలా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు హోమ్ గార్డుల సేవలను మరింత విస్తృత స్థాయిలో ఉపయోగించుకోవాలని సూచించారు.

# SI of POLICE Previous Paper

# STATEMENTS and ASSUMPTIONS



● సూచనలు (ప్రశ్నలు 1 నుండి 5 వరకు) : క్రింద ఇచ్చిన ప్రతి ప్రశ్నలోనూ రెండు ప్రవచనాలు, నాలుగు నిర్ధారణలు ఇవ్వబడినాయి. క్రింద ఇచ్చిన నాలుగు నిర్ధారణల నుండి స్టేట్‌మెంట్లతో తర్కబద్ధమైన సంబంధం గల నిర్ధారణని (అవి నిజజీవిత సత్యాలకు భిన్నంగా ఉనన్నప్పటికీ) ఎన్నుకోండి.

**1. ప్రవచనాలు :**

ఏ పెట్టె కూడా బొమ్మ కాదు.

అన్ని బొమ్మలు భవనాలు.

**నిర్ధారణలు :**

1. కొన్ని బొమ్మలు భవనాలు కావు.
2. అన్ని భవనాలు బొమ్మలు.
3. కొన్ని భవనాలు బొమ్మలు.
4. కొన్ని బొమ్మలు పెట్టెలు.

**2. ప్రవచనాలు :**

అన్ని విమానాలు రైళ్ళు కొన్ని రైళ్ళు కుర్చీలు.

**నిర్ధారణలు :**

1. కొన్ని విమానాలు కుర్చీలు
2. కొన్ని కుర్చీలు రైళ్ళు
3. అన్ని కుర్చీలు రైళ్ళు
4. కొన్ని కుర్చీలు విమానాలు

**3. ప్రవచనాలు :**

ఏ ఎన్నిక కూడా సక్రమం కాదు. కొన్ని ఖరీదైన వస్తువులు సక్రమంగా ఉంటాయి.

1. కొన్ని ఖరీదైన వస్తువులు ఎన్నికలు కావు.
2. ఏ ఎన్నిక కూడా ఖరీదైనది కాదు.
3. కొన్ని ఎన్నికలు ఖరీదైనవి.
4. అన్ని ఖరీదైన వస్తువులు ఎన్నికలు.

**4 . ప్రవచనాలు :**

అన్ని కొమ్మలు పుష్పములు

అన్ని పుష్పములు ఆకులు.

**నిర్ధారణలు :**

1. అన్ని కొమ్మలు ఆకులు.
2. అన్ని ఆకులు కొమ్మలు
3. అన్ని పుష్పములు కొమ్మలు.
4. అన్ని ఆకులు పుష్పములు.

**5. ప్రవచనాలు**

కొన్ని వస్త్రములు సంచులు.

కొన్ని నల్లరాళ్ళు సంచులు.

1. అన్ని నల్లరాళ్ళు సంచులు.
2. అన్ని సంచులు నల్లరాళ్ళు
3. ఏ నల్లరాయి కూడా వస్త్రం కాదు.
4. పైవేవీ కావు.

**సూచనలు (6-10) :** ఈ క్రింది ప్రశ్నలలో (ఎ) మరియు (బి)లు రెండు ప్రవచనములు వాటిని అనుసరించి 1,2,3 మరియు 4 సారాంశములు ఇవ్వబడినవి. ఈ ప్రవచనములు అన్ని సాధారణ అంశాలు. ఇవి సత్యము అనుకొని ఇవ్వబడిన సారాంశములలో సరైన దానిని గుర్తించండి.

**6. ప్రవచనములు :**

ఎ. కలములు అన్నియు పుస్తకాలు.

బి. పుస్తకములన్నియు మేజా బల్లలు.

**సారాంశములు :**

1. కలములు అన్నియు మేజా బల్లలు
2. మేజాబల్లలు అన్నియు కలములు
3. పుస్తకములు అన్నియు కలములు.
4. కొన్నిమేజా బల్లలు మాత్రమే పుస్తకాలు.

1. 2 మరియు 3 మాత్రమే అనుసరిస్తాయి.
2. 1 మరియు 4 మాత్రమే అనుసరిస్తాయి.
3. 1 మరియు 3 మాత్రమే అనుసరిస్తాయి.
4. అన్ని సారాంశాలు అనుసరిస్తాయి.
5. ఏదీ అనుసరించదు.

**7. ప్రవచనాలు :**

ఎ. ఏ రైలూ ఒక బస్సు కాదు.

బి. ఏ బస్సూ ఒక ట్రక్ కాదు.

**సారాంశములు :**

1. ఏ రైలూ ఒక ట్రక్ కాదు
2. ఏ ట్రక్ ఒక బస్సు కాదు.
3. కొన్ని రైళ్ళు, ట్రక్కులు.
4. కొన్ని ట్రక్కులు రైళ్ళు

1. 1 మాత్రమే అనుసరిస్తాయి.
2. 2 మరియు 3 మాత్రమే అనుసరిస్తాయి.
3. 1 మరియు 2 మాత్రమే అనుసరిస్తాయి.
4. అన్ని సారాంశాలు అనుసరిస్తాయి.
5. ఏదీ అనుసరించదు.

**8 . ప్రవచనాలు :**

ఎ. కొన్ని కొవ్వొత్తులు కర్రలు కావు.

బి. అన్ని పెన్సిళ్ళు కర్రలు.

**సారాంశములు :**

1. కొన్ని క్రొవ్వొత్తులు పెన్సిళ్ళు.
2. కొన్ని క్రొవ్వొత్తులు పెన్సిళ్ళు కావు.
3. క్రొవ్వొత్తులు అన్నియు కర్రలు
4. కర్రలు కొన్ని క్రొవ్వొత్తులు.

1. 3 మాత్రమే అనుసరిస్తుంది.
2. 3 మరియు 4 మాత్రమే అనుసరిస్తాయి.
3. 4 మాత్రమే అనుసరిస్తుంది.
4. 2మాత్రమే అనుసరిస్తుంది
5. ఏదీ అనుసరించదు.

**9 . ప్రవచనాలు :**

ఎ. ఏ మనిషి మంచివాడు కాదు.

బి. మంచి మనుషులు కొంతమంది యోగులు

**సారాంశములు :**

1. కొంతమంది మనుషులు కారు యోగులు.
2. మనుషులు అందరూ యోగులు
3. యోగులు కొంతమంది మనుషులు కారు.
4. యోగులు అందరూ మనుషులు.

1. 1 మాత్రమే అనుసరిస్తుంది.
2. 1 మరియు 2 మాత్రమే అనుసరిస్తాయి.
3. 4 మాత్రమే అనుసరిస్తుంది.
4. 3 మాత్రమే అనుసరిస్తుంది.
5. ఏదీ అనుసరించదు.

**10. ప్రవచనాలు :**

ఎ. ఆపిల్ ఏదీ కూడా కమల కాదు.

బి. అరటిపళ్ళు అన్నియు కమలాలు.

**సారాంశములు :**

1. ఆపిల్స్ అన్నియు అరటిపళ్ళు.
2. ఆపిల్స్ కొన్ని మాత్రమే అరటిపళ్ళు.
3. ఆపిల్స్ ఏదీ కూడా అరటిపండు కాదు.
4. అరటిపళ్ళు కొన్ని అవుతాయి ఆపిల్స్.

1. 3 మాత్రమే అనుసరిస్తుంది.
2. 1మరియు 3 మాత్రమే అనుసరిస్తాయి.
3. 4 మాత్రమే అనుసరిస్తుంది.
4. 3 మాత్రమే అనుసరిస్తుంది.
5. ఏదీ అనుసరించదు.

**సూచన (11-13) :** క్రింది వాటిలోని ప్రతి ప్రశ్నకు, రెండు ప్రవచనాలు (ఎ) మరియు (బి) దాని ననుసరించి నాలుగు తీర్మానములు 1,2,3,4 ఇవ్వబడినవి. ప్రవచనములు వాస్తవానికి భిన్నముగా ఉన్నప్పటికీ కూడా అవి నిజాలుగా ఊహించాలి. తీర్మానములు చదివి (ఎ) మరియు (బి) ప్రవచనములలో ఇవ్వబడిన సమాచారమును నిర్ణయించుము.

**11. ప్రవచనములు**

ఎ. కొన్ని గాడిదలు ఏనుగులు.

బి. కొన్ని ఏనుగులు పిల్లులు.

**సారాంశములు :**

1. కొన్ని పిల్లులు గాడిదలు.
2. కొన్ని గాడిదలు పిల్లులు.
3. కొన్ని ఏనుగులు గాడిదలు.
4. కొన్ని పిల్లులు వర్తిస్తాయి.

1. అన్ని తీర్మానములు వర్తిస్తాయి.
2. 2 మరియు 3 మాత్రమే వర్తిస్తాయి.
3. 1,2 మరియు 4 మాత్రమే వర్తిస్తాయి.
4. ఏ తీర్మానము వర్తించదు.

**12. ప్రవచనములు :**

ఎ. అన్ని పెన్నులు పెన్సిళ్ళు

బి. ఏ పెన్సిలు కోతి కాదు.

**తీర్మానములు :**

1. ఏ పెన్ను కోతి కాదు
2. కొన్ని పెన్నులు కోతులు
3. అన్ని కోతులు పెన్నులు.
4. కొన్ని కోతులు పెన్నులు.

1. 1 మరియు 3 మాత్రమే వర్తిస్తాయి.
2. 2 లేక 3 మాత్రమే వర్తిస్తాయి.
3. 1 మాత్రమే వర్తించును
4. ఏ తీర్మానము వర్తించదు.

**13. ప్రవచనములు :**

ఎ.అన్నిపుస్తకములుచెట్లు బి.అన్ని చెట్లు సింహములు

**తీర్మానములు :**

1. అన్ని పుస్తకములు సింహములు
2. అన్ని సింహములు పుస్తకములు
3. అన్ని చెట్లు పుస్తకములు
4. కొన్ని సింహములు పుస్తకములు.

1. 2 మరియు 3 మాత్రమే వర్తిస్తాయి.
2. 1 2 మరియు 4 మాత్రమే వర్తిస్తాయి.
3. అన్ని తీర్మానములు వర్తిస్తాయి.
4. ఏ తీర్మానము వర్తించదు.

# MENTAL ABILITY

14 నుండి 17 వరకు గల ప్రతి ప్రశ్నలోనూ ఒక ప్రశ్న, దానివెంట రెండు ప్రవచనాలు 1,2 లను ఇచ్చారు. ప్రవచనం 1తో మాత్రమే ప్రశ్నకు జవాబివ్వగలిగితే (1) అనీ, ప్రవచనం (2)తో మాత్రమే ప్రశ్నకు జవాబివ్వగలిగితే (2) అనీ, ప్రవచనం 1,2లను కలిపి మాత్రమే ప్రశ్నకు జవాబివ్వగలిగితే (3) అనీ, ప్రవచనం 1,2లు రెండింటినీ తీసుకున్నా ఇంకొంత అదనపు సమాచారం లేకుండా ప్రశ్నకు జవాబివ్వ లేకపోతే (4) అనీ మీ సమాధానం ఇవ్వండి.

**14. ఎ,బి,సిలలో అందరికంటే చిన్నవాడు ఎవరు?**

1. ఎ మరియు బి యొక్క వయస్సుల మధ్య భేదము 3 సంవత్సరాలు.
2. సి కంటే ఏ నాలుగు సంవత్సరములు చిన్నవాడు.

**15. సంఖ్యలు x,y,z లు అన్ని 40 కంటే చిన్నవైతే, వాటిలో ఎన్ని ధనాత్మకాలు?**

1. x+y=46
2. x+y+z=80

**16. అంకశ్రేఢి నందలి మొదటి 21 పదాల మొత్తమెంత?**

1. అంకశ్రేఢి యొక్క పదాంతరము 3
2. అంకశ్రేఢి నందు 11వ పదము 31

**17. n+5 యొక్క కారణాంకము 10 అవుతుందా?**

1. n బేసి సంఖ్య మరియు 9 చే భాగించబడును.
2. n సరిసంఖ్య మరియు 5 చే భాగించబడును.

ఒక ప్రశ్న, దానివెంట రెండు ప్రవచనాలు 1, 2లను ఇచ్చారు.

ప్రవచనం 1తో మాత్రమే ప్రశ్నకు జవాబివ్వగలిగితే (1) అనీ, ప్రవచనం (2)తో మాత్రమే ప్రశ్నకు జవాబివ్వ గలిగితే (2) అనీ, ప్రవచనం 1,2లను కలిపి మాత్రమే ప్రశ్నకు జవాబివ్వగలిగితే (3) అనీ, ప్రవచనం 1,2లు రెండింటినీ తీసుకున్నా ఇంకొంత అదనపు సమాచారం లేకుండా ప్రశ్నకు జవాబివ్వ లేకపోతే (4) అనీ మీ సమాధానం ఇవ్వండి.

**18. టౌన్ T లో పోలీస్ ఫోర్స్‌లోని పురుషుల మరియు స్త్రీల అధికారుల నిష్పత్తి ఎంత?**

1. స్త్రీ అధికారుల సంఖ్య పురుష అధికారుల సంఖ్యలో సగానికంటే 250 తక్కువ.
2. స్త్రీ అధికారుల సంఖ్య, పురుష అధికారుల సంఖ్యలో 1/7వ భాగం.

**19. మూర్తి జన్మదినము వారంలోని ఏ రోజున వస్తుంది?**

1. మూర్తి జన్మదినము బుధవారము తరువాత కాని ఆదివారమునకి ముందు వస్తుందని ప్రసాద్‌కు ఖచ్చితంగా గుర్తుంది.
2. మూర్తి జన్మదినము శుక్రవారానికి ముందు గాని మంగళవారము తర్వాత వస్తుందని ఇమామ్‌కు ఖచ్చితంగా గుర్తుంది.

**20. లక్ష్మీతో చైతన్యకి గల సంబంధం ఏది?**

1. చైతన్య తల్లి, లక్ష్మీ తండ్రి యొక్క సోదరి.
2. చైతన్య తాతగారి ఏకైక కుమారుని యొక్క కుమార్తె లక్ష్మి.

**21. విభిన్న ఎత్తులు కలిగిన ఐదుమంది స్నేహితులు ఎ,బి,సి,డి,ఇలో గరిష్ట పొడవులో రెండవ వాడు ఎవరు?**

1. డి,బిల కంటే ఇ పొడవైనవాడు. యస్ కంటే బి పొట్టివాడు.
2. ఇ కంటె సి పొడవైనవాడు. ఎ గరిష్ట పొడగరి కాదు.

**22. ఆర్ దృష్ట్యా పి ఏ దిశలో ఉన్నది?**

1. పి నుండి ఉత్తరానికి ఉన్న యస్‌కి తూర్పున ఆర్ ఉన్నది.
2. క్యూ నుండి ఉత్తరానికి ఆర్ ఉన్నది.

**23. మనోజ్, ప్రభాకర్, ఆకాష్ మరియు కమల్ అనేవారు నలుగురు స్నేహితులు. వీరిలో ఎవరు అత్యధిక బరువైన వారు?**

1. ప్రభాకర్, మనోజ్ మరియు కమల్ కంటే బరువైనవాడు. అయితే ఆకాష్ కంటే తేలికైనవాడు.
2. మనోజ్, ప్రభాకర్ మరియు ఆకాష్ కంటే తేలికైనవాడు. అయితే కమల్ కంటే బరువైనవాడు.

24. X దృష్ట్యా, Z ఏ **దిశలో ఉంది?**

1. X యొక్క దక్షిణం వైపున Y ఉంది, P యొక్క తూర్పున Z ఉంది. మరియు Y యొక్క ఉత్తరమున P ఉంది.
2. X యొక్క దక్షిణమున P ఉంది.

**25. 40మంది విద్యార్థులు గల ఒక తరగతిలో పైనుండి నితిన్ యొక్క ర్యాంకు ఎంత?**

1. నితిన్‌కి నవీన్‌కి మధ్య 10మంది విద్యార్థులు ఉన్నారు.
2. పై నుండి నవీన్ 20వ వాడు.

**జవాబులు :**

1)3, 2)2, 3)1, 4)1, 5)4, 6)2, 7)3, 8)4, 9)2, 10)1, 11)1, 12)3, 13)2, 14)4, 15)2, 16)2, 17)1, 18)2, 19)3, 20)1, 21)4, 22)1 23)1, 24)3, 25)4




# కరెంట్ అఫైర్స్



## పార్లమెంట్‌లో పొగ దాడి

**ప్రజాస్వామ్యానికి దేవాలయంలాగా భావించే పార్లమెంట్‌లోకి ఆగంతకుల చొరబాటు యావత్ దేశాన్ని ఉలిక్కిపడేలా చేసింది. 2001 పార్లమెంటుపై దాడి ఘటన 22వ వార్షికోత్సవం రోజైన డిసెంబర్ 13న ఇద్దరు ఆగంతకులు లోక్‌సభలో గలభా సృష్టించడం సంచలనమైంది. గ్యాలరీ నుంచి లోక్‌సభలోకి దూకిన ఆగంతకులు ఒక రకమైన గ్యాస్ వదులుతూ అలజడి రేపడంతో ఎంపీలు భయాందోళనలకు గురయ్యారు. అంతలోనే తేరుకుని ఆ ఇద్దర్నీ పట్టుకున్నారు. పార్లమెంటు వెలుపల ఆందోళనకు దిగిన మరో ఇద్దరు నిరసనకారులను కూడా పోలీసులు అరెస్టు చేశారు.**

పార్లమెంట్‌లో జరిగిన పొగ (స్మోక్) దాడి ఘటన యావత్ దేశాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. నిందితులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతను దాటి టియర్ గ్యాస్ క్యాన్లను తీసుకు రావడంతో భద్రతపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఐదు అంచెల భద్రత ఉండే కొత్త పార్లమెంట్ భవనంలోకి రావడం భారీ భద్రతా వైఫల్యమేనని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ దాడిలో నలుగురు పాల్గొన్నట్టు తొలుత వెల్లడించారు. కానీ, ఇందులో మొత్తం ఆరుగురు పాల్గొన్నట్టు తరువాత పోలీస్ వర్గాలు పేర్కొన్నాయి.

లోక్‌సభ విజిటర్స్ గ్యాలరీలో కూర్చున్న అగంతకులు సాగర్ శర్మ, మనో రంజన్‌లు ఛాంబర్‌లోకి దూకి కలర్ స్మోక్ స్ప్రే చేశారు. ఇదే సమయంలో పార్లమెంట్ బయట ఉన్న అమోల్ షిండే, నీలం దేవి కౌల్‌లు ఎరుపు, పసుపు రంగు క్యానన్లు స్ప్రే చేసి, రాజ్యాంగాన్ని రక్షించాలి, భారత్ మాతాకీ జై అంటూ పెద్దగా నినాదాలు చేస్తూ పరుగెత్తారు. వీరితో పాటు గురుగ్రామ్‌కు చెందిన లలిత్ ఝా, విక్కీ శర్మలు కూడా పాల్గొన్నట్టు పోలీసులు చెప్పారు. లలిత్ ఝా ఇంటిలోనే వీరంతా బస చేసినట్టు పోలీసులు గుర్తించారు. వీరు పక్కా ప్లాన్‌తోనే పార్లమెంట్‌లో అలజడి సృష్టించారని పోలీసులు తెలిపారు. మైసూర్ ఎంపీ ప్రతాప్ సిన్హా పాస్‌లతోనే వీరు పార్లమెంట్‌లోకి వచ్చారు.

2001 పార్లమెంటుపై ఉగ్రదాడిలో అమరులైన వారి కోసం సంస్మరణ సభను పార్లమెంట్ ప్రాంగణంలో ఏర్పాటు చేయగా ఉప-రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్ర మోదీ, స్పీకర్, కేంద్రమంత్రులు సహా పత్రిపక్ష నేతలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమం ముగిసిన కొద్ది సేపటికే ఆగంతకులు విజిటర్స్ గ్యాలరీ నుంచి చాంబర్‌లోకి దూకారు. జీరో అవర్ జరుగుతుండగా.. ఉత్తర మాల్దా బీజేపీ ఎంపీ ఖాగేన్ ముర్ము మాట్లాడుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

విజిటర్ గ్యాలరీ నుంచి లోక్‌సభలోకి దూకిన దుండగులు స్పీకర్ కూర్చున్న వెల్ వైపుగా దూసుకెళ్లారు. ఈ ఘటనతో ఆందోళనకు గురైన కొంతమంది ఎంపీలు బయటకు వెళ్లేందుకు పరుగులు తీశారు. మరికొందరు ఎంపీలు దుండగులను చుట్టుముట్టే ప్రయత్నం చేశారు. వారిని అడ్డుకోవడంలో వైసీపీ ఎంపీ గోరంట్ల మాధవ్, కాంగ్రెస్ ఎంపీ గుర్జీత్ సింగ్ ఆజ్లా తెలివిగా వ్యవహరించారు. ధైర్యసాహసాలు ప్రదర్శించి దుండగులను పట్టుకుని భద్రతా సిబ్బందికి అప్పగించారు. దుండగుణ్ని అదుపులోకి తీసుకున్న గోరంట్ల మాధవ్ చేతులు వెనక్కు విరిచి పట్టుకుని భద్రతా సిబ్బందికి అప్పగించారు. .రాజకీయాల్లోకి రాకముందు గోరంట్ల మాధవ్ పోలీస్‌గా పనిచేశారు. గతంలో పోలీస్‌గా పనిచేసిన అనుభవమే బుధవారం నాటి ఘటనలో ఉపయోగపడిందని గోరంట్ల మాధవ్ అన్నారు.

పార్లమెంటులో జరిగిన భద్రత ఉల్లంఘన తీవ్రమైన అంశమని ప్రధాని మోదీ అన్నారు. ఈ ఘటనను అందరూ ఖండించాలని.. ప్రతిపక్షాలు రాజకీయం చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఘటనపై సమగ్ర విచారణ జరుపుతున్నట్లు మోదీ తెలిపారు. అంతకుముందు, లోక్‌సభలో భద్రతా లోపంపై సీరియస్‌గా వ్యవహరించాలని మోదీ ఆదేశించారు. ఈ అంశంపై సమష్టిగా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు.

ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ స్పెషల్ సెల్ ఈ ఘటనపై దర్యాప్తు జరుపుతోంది. భద్రతా ఉల్లంఘనల ఘటనకు తెరవెనుక సూత్రధారిగా భావిస్తున్న లలిత్ ఝా పోలీసు విచారణలో కీలక వివరాలు వెల్లడించినట్టు తెలుస్తోంది. పార్లమెంటులో భద్రతా ఉల్లంఘన కారణంగా లోక్‌సభలోకి దుండగులు చొచ్చుకురాగలిగారని భావించిన లోక్‌సభ సెక్రటేరియట్ భద్రతా లోపాలపై సీరియస్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఎనిమిది మంది భద్రతా సిబ్బందిని సస్పెండ్ చేసింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభలో జరిగిన గందర గోళంపై ఆందోళన వ్యక్తం చేశారు. సభ భద్రత లోక్‌సభ సెక్రటేరియట్‌దే బాధ్యత అని అన్నారు. పార్లమెంటు భద్రతపై సమీక్ష జరపాలని కోరుతూ హోం మంత్రిత్వ శాఖకు లేఖ రాస్తానని లోక్‌సభ స్పీకర్ తెలిపారు.

## కాప్ 28 సదస్సు డిక్లరేషన్




**దుబాయ్ వేదికగా జరుగుతున్న కాప్28 సదస్సులో 200 దేశాలు చారిత్రక ఒప్పందంపై సంతకం చేశాయి. వాతావరణ మార్పులకు ప్రధాన కారణం శిలాజ ఇంధనాలేనని, వీటి వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తించాయి**

శిలాజ ఇంధనాలకు దూరంగా ఉండాలని ప్రపంచ దేశాలు నిర్ణయించాయి. వాతావరణ మార్పులకు ప్రధాన కారణం శిలాజ ఇంధనాలేనని, వీటి వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నదన్న నిర్ణయానికి వచ్చాయి. దుబాయ్ వేదికగా జరుగుతున్న కాప్28 సదస్సులో 200 దేశాలు చారిత్రక ఒప్పందంపై సంతకం చేశాయి. గత కొన్ని రోజులుగా సంపన్న, వర్ధమాన దేశాల మధ్య కొనసాగుతున్న విభేదాలు ఎట్టకేలకు ఈ ఒప్పందంతో చల్లారాయి.

శతాబ్దాల తరబడి శిలాజ ఇంధనాలతో లాభాలు పొందిన సంపన్న దేశాలు ఇప్పుడు వాటిని తిరస్కరించటం న్యాయం కాదని వర్ధమాన దేశాలు వాదిస్తున్నాయి. అయితే, ఇది మనుగడ కోసం జరిగే యుద్ధమని అమెరికా వ్యాఖ్యానిస్తున్నది. ఈ నేపథ్యంలో ఒప్పందం కొలిక్కి రావటం కష్టమేనని పలువురు అభిప్రాయపడ్డారు. తాజాగా, శిలాజ ఇంధనాల వాడకాన్ని 2050 నాటికి సున్నాకు తగ్గించాలన్న ప్రతిపాదనలతో ఒప్పందంపై దేశాలన్నీ సంతకం చేశాయి.

వాతావరణ మార్పుపై సభ్య దేశాల మహాసభ (కాప్, కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్) ఈ ఏడాది నవంబర్ 30 నుంచి డిసెంబర్ 12 దాకా దుబాయ్‌లో జరిగింది. ఈ సమావేశాలకు భారత ప్రధాని నరేంద్ర మోదీతో పాటు, యూకే ప్రధాని రిషి సునక్, ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు అజయ్ బంగా, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో పాటు పలు దేశాలకు చెందిన అతిరథ మహారథులు హాజరయ్యారు.

## తగ్గేదే లేదు..!



**అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ యుద్ధం ప్రారంభించింది. ప్రతిగా హమాస్‌ను తుదముట్టించటమే లక్ష్యంగా గాజాలో ఇజ్రాయెల్ సైన్యం భీకర దాడులు చేస్తోంది. ప్రపంచ దేశాలు ఎంతగా విజ్ఞప్తి చేసినా వెనక్కు తగ్గటం లేదు.**

హమాస్‌తో జరుగుతున్న యుద్ధంలో కాల్పుల విరమణ పాటించాలన్న అంతర్జాతీయ సమాజం కోరికను ఇజ్రాయెల్ తోసిపుచ్చింది. యుద్ధాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేసింది. 'మేం చివరి వరకు యుద్ధాన్ని కొనసాగిస్తాం. అందులో మరో ప్రశ్న లేదు. మమ్మల్ని ఏదీ ఆపలేదు' అని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తెలిపారు. షిజైయహ్ మిగతా ప్రాంతాల్లో కొన్ని రోజులుగా భారీగా యుద్ధం కొనసాగుతున్నది. వేలాది మంది గాజా తూర్పు ప్రాంతంలోనే ఉండిపోయారు. తాము ఇండ్లకు తిరిగి వెళ్లలేమేమోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధం గత కొన్ని రోజులుగా కొనసాగుతోంది. హమాస్‌ను తుదముట్టించటమే లక్ష్యంగా గాజాలో ఇజ్రాయెల్ సైన్యం భీకర దాడులు చేస్తోంది. ఈ దాడుల్లో వేల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. జబాలియాలోని ఓల్డ్ గాజా స్ట్రీట్‌లో ఇజ్రాయెల్ ప్రయోగించిన వైమానిక దాడుల్లో సుమారు 14 మంది ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఈ ఘటనలో చాలా మంది శిథిలాల కింది చిక్కుకున్నట్లు తెలిపింది.

అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ యుద్ధం ప్రారంభించిన విషయం తెలిసిందే. అప్పుడు సుమారు 240 మందిని బందీలుగా చేసుకుంది. ఇజ్రాయెల్‌లో హమాస్ జరిపిన దాడుల్లో ఇప్పటి వరకూ 1200 మందికిపైగా ప్రజలు మరణించారు. అయితే ఇజ్రాయెల్ చేస్తున్న ప్రతిదాడుల్లో హమాస్ వైపు ఇప్పటివరకు 18,700 మందికిపైగా మరణించినట్లు హమాస్ ఆరోగ్య శాఖ వెల్లడించింది.

## ఘన విజయం



**ఇంగ్లండ్‌తో జరిగిన ఏకైక టెస్టులో టీమిండియా మహిళల క్రికెట్ జట్టు 347 పరుగుల భారీ తేడాతో గెలుపొంది టెస్టు ఫార్మాట్‌లో అతి పెద్ద విజయాన్ని ఖాతాలో వేసుకుని చరిత్ర సృష్టించింది.**

ఇంగ్లండ్‌తో జరిగిన ఏకైక టెస్టులో టీమిండియా మహిళల క్రికెట్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన భారత జట్టు 347 పరుగుల భారీ తేడాతో గెలుపొంది టెస్టు ఫార్మాట్‌లో అతి పెద్ద విజయాన్ని ఖాతాలో వేసుకుని చరిత్ర సృష్టించింది. టెస్టు క్రికెట్‌లో బ్యాటర్ల విజృంభణకు బౌలర్ల సహకారం తోడవడంతో టీమ్‌ఇండియా ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. మూడు రోజుల్లోనే ముగిసిన ఏకైక టెస్టులో హర్మన్‌ప్రీత్ బృందం 347 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను మట్టి కరిపించింది. ఆట మూడవ రోజు ఓవర్‌నైట్ స్కోరు 186/6 వద్దే రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసిన భారత అమ్మాయిలు.. ఇంగ్లండ్ ముందు 479 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. ఇంగ్లండ్ 131 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ హీతర్ నైట్ (21) టాప్ స్కోరర్. భారత బౌలర్లలో దీప్తి శర్మ 4, పూజ వస్త్రాకర్ మూడు వికెట్లు పడగొట్టారు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 97 పరుగులు చేయడంతో పాటు 9 వికెట్లు పడగొట్టిన దీప్తి శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. మహిళల టెస్టు క్రికెట్ చరిత్రలో పరుగుల పరంగా ఇదే (347 రన్స్ తేడాతో) అతిపెద్ద విజయం 1998లో పాకిస్థాన్‌పై 309 పరుగులతో గెలిచిన శ్రీలంక రెండో స్థానంలో ఉంది.

సంక్షిప్త స్కోర్లు
భారత్ తొలి ఇన్నింగ్స్: 428,
ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: 136,
భారత్ రెండో ఇన్నింగ్స్: 186/6 డిక్లేర్డ్,
ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్: 131

## సిరీస్‌ను సమం చేసిన టీమ్‌ఇండియా

**దక్షిణాఫ్రికా పర్యటనలో భాగంగా జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 1-1తో టీమ్ ఇండియా సమం చేసింది.**

మొదటిమ్యాచ్ వర్షం కారణంగా రద్దు కాగా రెండవ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా గెలిచింది. నిర్ణయాత్మక 3వ మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (56 బంతుల్లో 100, 7 ఫోర్లు, 8 సిక్సర్లు) నాలుగో సెంచరీ నమోదు చేసుకోగా.. యశస్వి జైస్వాల్ (41 బంతుల్లో 60, 6 ఫోర్లు, 3 సిక్సర్లు) అర్ధశతకంతో రాణించాడు. లక్ష్యఛేదనలో దక్షిణాఫ్రికా 13.5ఓవర్లలో 95 పరుగులకు ఆలౌటైంది. సూర్యకుమార్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'తో పాటు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కి ంది. అంతర్జాతీయ టీ20ల్లో సూర్యకుమార్‌కు ఇది నాలుగో సెంచరీ. టీ20ల్లో నాలుగు సెంచరీలు చేసిన మ్యాక్స్‌వెల్, రోహిత్ శర్మ సరసన సూర్య చేరాడు.



- డా॥ వి. సతీష్

APPSC, TSPSC Group Exams Special

# భారతీయ సమాజం

(గత సంచిక తరువాయి...)

**బహుభార్య బర్తుత్వం :**

- కొన్ని తెగల్లో ఉంటుంది.
- పురుషులకి చాలా భార్యలు, స్త్రీలకి చాలా భర్తలు.

**స్థాయిని బట్టి వివాహ వర్గీకరణ : 2 రకాలు.**

**1. అనులోమ వివాహం :** ఉన్నత కుటుంబంలోని పురుషులు తమకంటే తక్కువ వర్ణంలోని కులంలో స్త్రీలని వివాహం చేసుకుంటే.

ఉదా. : బ్రాహ్మణుడు - క్రింది 3 వర్ణాల వారిని వివాహం చేసుకోవచ్చు.
క్షత్రియుడు క్రింది 2 వర్గాల వారిని వివాహం చేసుకోవచ్చు.
వైశ్యుడు - క్రింది 1 వర్గం వారిని వివాహం చేసుకోవచ్చు.

**2. ప్రతిలోమ వివాహం :**
తక్కువ వర్ణంకి చెందిన పురుషుడు (స్త్రీని) ఎక్కువ వర్ణం స్త్రీని చేసుకోవచ్చు.

ఉదా. : శూద్రుడు - పై 3 వర్ణాల స్త్రీలని
వైశ్యుడు - పై 2 వర్ణాల స్త్రీలని.
క్షత్రియుడు - పై బ్రాహ్మణ వర్గం

**అంతర్వివాహాలు - బహుర్వివాహాలు :**

**1. అంతర్వివాహాలు :**

- ఒకే జాతి/ వర్ణానికి చెందిన వారై ఉన్నవారి వివాహం ఉదా. మేనరికం, బిల్లు, తోడా, గోండు, కోయ, బగత
  చిన్న సమూహాలు తమ ఉనికిని కాపాడటానికి
  సమూహాలు సంస్కృతిని కాపాడటానికి.
  సాంప్రదాయాలు, విశ్వాసాలు పరిరక్షించుటకు
  ప్రాంతీయ భేదాలు రూపుమాపుటకు

**2. బహుర్వివాహాలు :**

- ఒక వ్యక్తి తన జీవితంలో భాగస్వామిని తన బంధువర్గం నుండి కాకుండా బయటినుండి ఎంపిక చేసుకోవటం.
  హెల్దీగా ఉంటారు. సైన్స్ పరంగా, సామాజికంగా సంబంధాలు దోహదపడతాయి.
  ఉదా. : హిందూ సమాజం, కొన్ని ఆదిమ తెగలు.
  బహుర్వివాహాలు 3 రకాలు.

1. ఇ.బి. టైలర్ - ఇది ప్రాచీన కాలంలో శాంతియుత సహజీవనానికి తోడ్పడింది.
2. ఆడ్రీ రిచర్డ్ - ఇది ఆహార కొరతని నివారించింది.
3. వెస్టర్ మార్క్ - ఇది అయిష్టత ఉన్న వ్యక్తులు కానివారిని చేసుకోవటం.

**బహుర్వివాహ లాభాలు :**

- సన్నిహిత సంబంధాలు కలవారు వివాహం చేసుకోకుండా
- ఒకే వారసత్వ స్త్రీ/పురుషుల కలయికతో సంతానానికి మంచి/చెడు జరుగును.
- మందబుద్ధి/అంగవైకల్యం జన్మించే అవకాశాలు తక్కువగా ఉంటాయి.
- అందువల్ల శాస్త్రీయంగా మేనరికాలు అంగీకరించడం లేదు.
- హిందూ సమాజంలో గోత్రం విషయంలో బహిర్వివాహం, కులంవిషయంలో అంతర్వివాహాలు అమలులో ఉన్నాయి

## వివాహం



**అగమ్యగమన నిషేదం :**

- తల్లి-కొడుకు, తండ్రి-కూతురు, సోదరి-సోదరులు మొదలైన దగ్గరి రక్త సంబంధాల మధ్య లైంగిక/వివాహ సంబంధం ఉంటే అగమ్య గమనం అంటారు.
- దీనిని నిషేదించడమే అగమ్య గమన నిషేదం. దీన్ని అన్ని సమాజాలు నిషేధించాయి.
- రక్తం కలుషితం కాకూడదని ఈజిప్టు, సుమేరియా, హవాయ్ లాంటి సమాజ రాజవంశాల్లో అగమ్య గమనం ఉండేది.

**లక్షణాలు :** 250 సమాజాలు అధ్యయనం చేసి 1949లో మర్డోక్ అగమ్య గమన నిషేద లక్షణాలు తెలిపారు. అవి :

1. ఉమ్మడి కుటుంబంలో దంపతులు మినహా మిగతా లైంగిక సంబంధాలు నిషేదించబడ్డాయి.
2. చిన్న కుటుంబంలో కూడా ఈ నిషేధాలు ఉంటాయి.
3. బంధువులలోనే కాకుండా వరుసకి బంధువులైన వారి సమాజాల్లో కూడా ఉంది.
4. అగమ్య గమన నిషేధ ఫలితంగా ఉమ్మడి కుటుంబం వివాహ/లైంగిక అవసరాలకి మాత్రమే (కాకుండా) ఇతర అంశాలకి సమూహంపై అవసరం.

**శాస్త్రజ్ఞుల సిద్ధాంతాలు - అగమ్య గమన నిషేదంపై :**

**1. మానసిక విశ్లేషణ సిద్ధాంతం -** సిగ్మండ్ ఫ్రాయిడ్ ప్రతిపాదించారు.

- కొడుకు-తల్లివైపు, కూతురు-తండ్రివైపు ఆకర్షింప బడతారు.
- భయంచేత పిల్లలు తమ కోరికలను అణుచు కుంటారు. అవి నిద్రాణంగానే ఉంటాయి.

**2. బాల్య స్నేహ సిద్ధాంతం : (వెస్టర్ మార్క్)**

- కుటుంబంలోని పిల్లలు ఒకరినొకరి ఆకర్షించు కోలేరు.
- పరిచయం బాగా ఉన్నందున ఒకరి లోపాలు మరొకరికి తెలుస్తాయి.

**3. ప్రజననం సిద్ధాంతము : డేవిడ్ అబెరెల్**

- జంతువుల్లో ఉన్న స్వార్థ ప్రయోజనపు చెడు ప్రభావం మనుషుల్లో కూడా ఉంటుంది.

**4. కుటుంబ చీలికా సిద్ధాంతం : మాలినోస్కి**

- దీని ప్రకారం అగమ్య గమనం నిషేదం (లేదంటే చీలిపోతారు)

**5. సహకార సిద్ధాంతం :** టైలర్. వివరించినది లెస్లీవైట్

- బాగా పరిచయమున్న కుటుంబాల సహకారం (అగమ్య గమన నిషేదం కూడా)

**అధిగణన వివాహాలు నియమాలు :**

- దగ్గరి బంధువులని / చుట్టాలని వివాహం చేసుకోవడం.
- ఉదా. : మేనరికం

**భగినీ న్యాయం, దేవర న్యాయం**
మేనరికం : 3 రకాలు

**1. సమాంతర మేనరికం**

- తండ్రి/తల్లి యొక్క స్వంత సోదరుడు/సోదరి సంతానాన్ని వివాహం ఆడడం. ఉదా. : ముస్లీం.

**2. సహపార్శ్వ మేనరికం :** ఇది 2 రకాలు
1. పితృత్వ మేనరికం.
2. మాతృత్వ మేనరికం
3. ద్విపార్శ్వ మేనరికం :పితృత్వ/ మాతృత్వ ఏదో ఒకటి.

**2. భార్య భగినీ న్యాయం :**

- భార్య చనిపోతే ఆమె యొక్క పెళ్ళికాని అవివాహిత సోదరిని పెళ్ళి చేసుకోవడం.

ఉదా. : గిరిజన తెగలు, హిందూ కులాలు.

3. దేవర న్యాయం : దేవర - భర్త

- సోదరుడు చనిపోతే అతని భార్యని వివాహం చేసుకోవడం.

ఉదా. : భగత, గదబ, సవర తెగలు.

**1. కనిష్ట దేవర న్యాయం :**

- అన్న చనిపోతే వదినని వివాహం చేసుకోవడం.

**2. జ్యేష్ఠ దేవర న్యాయం :**

- తమ్ముడు చనిపోతే అతని భార్యని పెళ్లాడటం.
- చనిపోయిన వ్యక్తుల పిల్లలని చనిపోయిన వారి పిల్లలుగానే పరిగణిస్తారు.



**Dr. P.Harish,**
Director
**Perfect Academy,**
Hyderabad

## భారత నౌకాదళంలో ఉద్యోగాలు

**భారత నౌకాదళం 910 ఉద్యోగాల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ విద్యార్హతలతో వీటికి దరఖాస్తు చేసుకోవచ్చు. రాత పరీక్ష (సివిలియన్ ఎంట్రన్ టెస్ట్) ఆధారంగా గ్రూప్ బీ, గ్రూప్ సీ విభాగాలలో నియామకాలుంటాయి.**

**ఖాళీల వివరాలు**

గ్రూప్ బీలో....

ఛార్జ్‌మెన్ వర్క్‌షాప్ ఖాళీలు - 22
అర్హత : మ్యాథ్స్/ ఫిజిక్స్ / కెమిస్ట్రీలో ఏదైనా సబ్జెక్టుతో బీఎస్సీ, లేదా కెమికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా.
ఛార్జ్‌మెన్ ఫ్యాక్టరీ ఖాళీలు : 20
అర్హత : బీఎస్సీ మ్యాథ్స్ / ఫిజిక్స్ / కెమిస్ట్రీ వీటిలో ఏదైనా సబ్జెక్టు చదివి ఉండాలి లేదా ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్ / మెకానికల్ / కంప్యూటర్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా
సీనియర్ డ్రాఫ్ట్స్‌మెన్
ఖాళీలు : ఎలక్ట్రికల్ 142, మెకానికల్ 26, కన్‌స్ట్రక్షన్ 29, కార్టోగ్రాఫిక్ 11, ఆర్మమెంట్ 50
అర్హత : పదో తరగతి ఉత్తీర్ణత అనంతరం రెండేళ్ల డిప్లొమా లేదా డ్రాఫ్ట్‌మెన్‌షిప్‌లో ఐటీఐ సర్టిపికేట్ ఉండాలి. దరఖాస్తు చేసుకున్న విభాగం ప్రకారం ఎలక్ట్రికల్ / మెకానికల్/ నేవల్ ఆర్కిటెక్చర్ / కార్టోగ్రఫీ వీటిలో ఎందులోనైనా మూడేళ్ళు డ్రాయింగ్ / డిజైన్ అనుభవం తప్పనిసరిగా ఉండాలి.



గ్రూప్ సీలో

డ్రాఫ్ట్స్‌మెన్ మేట్ ఖాళీలు: 610. ఈస్టర్న్ నేవల్ కమాండ్ 9, వెస్ట్రన్ నేవల్ కమాండ్ 565, సదరన్ నేవల్ కమాండ్ 36.
అర్హత : పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు నిర్దేశిత ట్రేడుల్లో ఐటీఐ సర్టిఫికేట్ ఉండాలి. నోటిఫికేషన్‌లో పేర్కొన్న 64 ఐటీఐ ట్రేడుల్లో ఏదైనా పూర్తి చేసుకున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.

**పరీక్ష విధానం**

గ్రూప్ బి, గ్రూప్ సి రెండు పోస్టులకు విడిగా పరీక్ష నిర్వహిస్తారు. పరీక్ష విధానం, సిలబస్ ఒకటే. అయితే ప్రశ్నలస్థాయిలో తేడా ఉంటుంది. గ్రూప్ సీ ప్రశ్నా పత్రం పదోతరగతి స్థాయిలో, గ్రూప్‌బీ డిగ్రీస్థాయిలో ఉంటుంది. పరీక్షను వంద మార్కులకు ఆబ్జెక్టివ్‌పద్దతిలో నిర్వహి స్తారు. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. మొత్తం వంద ప్రశ్న లుంటాయి. ఇందులో జనరల్ ఇంటెలిజెన్స్ 25, జనరల్ అవేర్‌నెస్25, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ 25, ఇంగ్లీష్ లాంగ్వేజ్ 25, ప్రశ్నలు ఉంటాయి. ప్రశ్నాపత్రం ఇంగ్లీష్, హిందీ మాధ్యమాల్లో ఉంటుంది. వ్యవధి 90 నిమిషాలు.

**ముఖ్య సమాచారం**

వయస్సు-ఛార్జ్‌మెన్, ట్రేడ్స్‌మెన్ మేట్ పోస్టులకు డిసెంబర్31, 2023 నాటికి 18-25 ఏళ్లలోపు ఉండాలి. సీనియర్ డ్రాఫ్ట్స్‌మెన్ ఖాళీలకు 27 ఏళ్ళు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్ళు, ఓబీసీలకు మూడేళ్ళు, దివ్యాంగులకు పదేళ్ళ గరిష్ట వయసులో సడలింపులు ఉంటాయి. ఆన్‌లైన్ దరఖాస్తులను డిసెంబరు 31 వరకు స్వీకరిస్తారు. ఫీజు-ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళలు, చెల్లించనవసరం లేదు. మిగిలినవారికి రూ. 295.
పరీక్ష తేది - తర్వాత ప్రకటిస్తారు. ఈ సమాచారం ఈ మెయిల్, మొబైల్‌కు పంపుతారు.
వెబ్‌సైట్ : https://joinindiannavy.gov.in/

**ఐఐఎం లక్నోలో పీహెచ్‌డీ ప్రవేశాలు**

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, లక్నో జూన్ 2024 సెషన్‌కు సంబంధించి డాక్టోరల్ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్ (పీహెచ్‌డీ)లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
**స్పెషలైజేషన్:** అగ్రి-బిజినెస్ మేనేజ్‌మెంట్, కమ్యూని కేషన్, డెసిషన్ సైన్స్, ఎకనామిక్స్, ఫైనాన్స్ & అకౌం టింగ్, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, ఇన్ఫర్మేషన్ టెక్నా లజీ & సిస్టమ్స్ మార్కెటింగ్ మేనేజ్‌మెంట్, ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్, (స్ట్రాటజిక్ మేనేజ్‌మెంట్.
అర్హత: డిగ్రీ, పీజీ ఉత్తీర్ణులవ్వాలి. గేట్/జీఆర్ఈ/ జీమ్యాట్/క్యాట్ లేదా జేఆర్ఎఫ్/ఎస్ఆర్ఎఫ్(యూజీసీ/ సీఎస్ఐఆర్/ ఐకార్)లో స్కోర్ సాధించి ఉండాలి.
వయసు : 55 ఏళ్లు మించకూడదు.
దరఖాస్తులకు చివరితేది : 31.01.2024
వెబ్‌సైట్ : www. iiml.ac.in

**తెలంగాణ గురుకులాల్లో ఐదో తరగతిలో ప్రవేశాలు**

తెలంగాణ గురుకులాల్లో 2024 విద్యాసంవత్సరం లో ఐదో తరగతిలో ప్రవేశాలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ మొదలైంది. 2023-24 విద్యా సంవత్సరంలో నాల్గో తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులు. విద్యార్థులు జనవరి 6లోగా దర ఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించాలి. ఫిబ్రవరి11న రాతపరీక్ష నిర్వహించి, మెరిట్, రిజర్వేషన్ల ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తారు. ఇతర వివరాలకు 1800 425 45678 టోల్‌ఫ్రీ నంబర్‌లో సంప్రదించాలి.

పోటీ పరీక్షల ప్రత్యేకం

APPSC, TSPSC Group-1, 2 DSC Police Exams

# కరెంట్ అఫైర్స్

**1. జాతీయ నేర గణాంకాల ప్రకారం 2021తో పోలిస్తే 2022లో సాధారణ నేరాల సంఖ్య ఎంత శాతం తగ్గింది అని జాతీయ నేర గణాంకాలు 2022 నివేదిక లో పేర్కొనడం జరిగింది?**
1. 4.5% 2. 5.4%
3. 2.6% 4. 5.8%

**2. ఈ క్రింది వాటిలో సరైనటువంటి అంశాన్ని గుర్తించండి?**
1. ఇండోనేషియాలో మౌంట్ మేరపి అగ్నిపర్వతం విస్పోటనం చెందింది
2. ఉత్తర సమత్రాదీవిలో ఈ అగ్నిపర్వతం కలదు.
3. పడాంగ్ సెర్చ్ అండ్ రెస్క్యూ ఏజెన్సీ అధిపతి గా అబ్దుల్ ఖాదర్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు
1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 3 మాత్రమే 4. పైవన్నీ సరైనవి

**3. రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత ఉచిత వైద్యం అందించాలని సూచించే మోటార్ వెహికల్ చట్టం?**
1. 2019 మోటార్ వెహికల్ చట్టం
2. 2022 మోటార్ వెహికల్ చట్టం
3. 1932 మోటార్ వెహికల్ చట్టం
4. 2007 మోటార్ వెహికల్ చట్టం

**4. INS సంధయక్ నౌకకు సంబంధించి ఈ క్రింది వాటిలో సరికాని అంశం?**
1. కోల్కతాలోని గార్డెన్ రిచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజనీర్స్ సంస్థ దీనిని నిర్మించింది
2. ఈ శ్రేణిలోని నాలుగు సర్వే నౌకల్లో ఇది మూడవది
3. 2022 డిసెంబర్ 5న దీనిని జల ప్రవేశం చేయించారు
4. INS సంధయక్ పొడవు 115 మీటర్లు
1. 1,2,3 సరైనవి 2. 2, 3,4 సరైనవి
3. 1,2,3 సరికానివి 4. 2,3,4 సరికానివి

**5. ఇటీవల ఏ దేశానికి చెందిన శాస్త్రవేత్తలు కృత్రిమ గర్భాశయాలను రూపొందించడాన్ని ప్రారంభించారు?**
1.అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్
2. అమెరికా, జపాన్, చైనా
3. జపాన్, జర్మనీ, అమెరికా
4. బ్రిటన్, అమెరికా, చైనా

**6. జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చిన తరువాత ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు నెలవారి సరాసరి వసూళ్ళు ఎన్ని లక్షల కోట్లుగా నమోదయ్యాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పేర్కొన్నారు?**
1. 1.78 లక్షల కోట్లు 2. 1.66 లక్షల కోట్లు
3. 1. 56 లక్షల కోట్లు 4. 1. 37 లక్షల కోట్లు

**7. 2022-23 సంవత్సరం లో సరాసరి నెలవారి జీఎస్టి వసూళ్ల విలువ వరుసగా ఎంత శాతం పెరిగింది అని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి పేర్కొన్నారు?**
1. 30%, 22% 2. 22%,30%
3. 32%,27% 4. 27%,34%

**8. ప్రధానమంత్రి రోజ్ గార్ ప్రోత్సాహన్ యోజన (PMRPY)కింద ఆంధ్రప్రదేశ్‌కు 2016-17 నుంచి 2021-22 వరకు ఎన్ని కోట్లను సబ్సిడీ కింద పంపిణీ చేసినట్లు కేంద్రకార్మికశాఖ సహాయ మంత్రి రామేశ్వర్ పేర్కొన్నారు?**
1. 238.10 కోట్లు 2. 228.10 కోట్లు
3. 218.28 కోట్లు 4. 248.28 కోట్లు

**9. ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద ఏపీలో అక్టోబర్ 31 నాటికి ఎన్ని లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నట్లు కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి ఇటీవల రాజ్యసభలో ప్రకటించడం జరిగింది?**
1. 4.57 లక్షలు 2. 5.57 లక్షలు
3. 6.57 లక్షలు 4. 7.57 లక్షలు

**10. 2047 కల్లా 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలన్న లక్ష్యం మేరకు నగర ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం గ్రోత్ హబ్స్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. మరి ఈ కార్యక్రమంలో భాగంగా ప్రయోగాత్మకంగా ఈ క్రింది ఏ నగరాలను ఎంపిక చేయడం జరిగింది?**
1. ముంబై, విశాఖపట్నం , వారణాసి
2. వారణాసి, ముంబై, తిరుపతి
3. హైదరాబాద్, బెంగళూరు, ముంబై
4. ముంబై, చెన్నై, వారణాసి

**11. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొత్త నగరాల అభివృద్ధికి 15వ ఆర్థిక సంఘం ఎన్ని వేల కోట్లు కేటాయించడం జరిగింది?**
1. 8 వేల కోట్లు 2. 12 వేల కోట్లు
3. 17 వేల కోట్లు 4. 5 వేల కోట్లు

**12. ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ అవినీతి నిరోధక ఒప్పందంలో గల లక్ష్యాలకు సంబంధించి ఈ క్రింది వాటిలో సరికానిది గుర్తించండి?**
1. అవినీతిపై పోరాటం చేయడం
2. అవినీతి నిరోధక వ్యవస్థలను బలపరచడం
3. అవినీతిపై పోరులో అంతర్జాతీయ సహకారం పెంపొందించడం
4. అక్రమార్జను ను స్వాధీనం చేసుకోవడం



## మిస్ ఇండియా యూఎస్ఏ-2023గా ఎవరు గెలుపొందారు?

**13. 2023 అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం యొక్క థీమ్ ఏమిటి?**
1. ఫ్రీడమ్ ఈక్వలిటీ అండ్ డిగ్నిటీ ఫ్రీడమ్
2. ఫ్రీడమ్ డిగ్నిటీ అండ్ జస్టిస్ ఫర్ ఆల్
3. ఫ్రీడమ్ ఈక్వలిటీ అండ్ జస్టిస్ ఫర్ ఆల్
4. ఫ్రీడమ్ అండ్ ఈక్వలిటీ జస్టిస్ ఫర్ ఆల్

**14. తెలంగాణ రాష్ట్రానికి చెందిన మంత్రులు యొక్క జాబితాకు సంబంధించి సరికానిది గుర్తించండి?**
1. గృహ నిర్మాణ శాఖ మంత్రి – పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
2. పర్యటక శాఖ మంత్రి – జూపల్లి ప్రభాకర్ రెడ్డి
3. ఆర్థిక, ఇందన శాఖ మంత్రి – భట్టి విక్రమార్క
4. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి – సీతక్క

**15. ఎస్ అండ్ పి గ్లోబల్ రేటింగ్స్ యొక్క నివేదికకు సంబంధించి ఈక్రింది వాటిలో సరికానిది గుర్తించండి?**
1. 2023-24 సంవత్సరంలో దేశ జిడిపి వృద్ధి 6.7% గా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది
2. 2026-27 నాటికీ 7.6% కి చేరుతుంది అని పేర్కొనడం జరిగింది
3. 2030 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుందని తెలిపింది
4. వచ్చే ఏడాది వృద్ధిరేటు 6.9 శాతానికి పెరగచ్చని ప్రస్తావించింది.
1. 1&2 మాత్రమే 2. 2&3 మాత్రమే
3. 3&4 మాత్రమే 4. 1&4 మాత్రమే

**16. ప్రపంచ జూనియర్ బాక్సింగ్‌లో మొదటి స్థానంలో నిలిచినటువంటి దేశం ఏది?**
1. జపాన్ 2. చైనా
3. భారత్ 4. రష్యా

**17.2022లో ప్రతి లక్ష మంది జనాభాకు కనిష్ట సంఖ్యలో గుర్తించదగిన నేరాలు నమోదైన నగరాల యొక్క జాబితాలో ఏ నగరం ప్రథమ స్థానంలో నిలవడం జరిగింది?**
1. ముంబై 2. కోల్కత్తా
3. హైదరాబాద్ 4. బెంగుళూరు

**18. సరిహద్దు భద్రతాదళం యొక్క 59వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఇటీవల ఏ రాష్ట్రంలో నిర్వహించడం జరిగింది?**
1. ఉత్తరఖాండ్ 2. అస్సాం
3. రాజస్థాన్ 4. ఝార్ఖండ్

**19. 91వ ఇంటర్ పోల్ జనరల్ అసెంబ్లీ సమావేశాలను ఇటీవల ఎక్కడ నిర్వహించారు?**
1. వియన్నా 2. లండన్
3. న్యూయార్క్ 4. టోక్యో

**20. ప్రపంచ దేశాలతో పోలిస్తే కార్బన్ ఉద్గారాల్లో మన దేశం యొక్క వాటా ఎంత శాతం కలదు?**
1. 4% 2. 8%
3. 12% 4. 3%

**21. ఇటీవల కేంద్ర ఆర్థిక శాఖ విడుదల చేసినటువంటి జీఎస్టీ గణాంకాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ నవంబర్ మాసానికి గాను జీఎస్టీ లో ఎంత శాతం వృద్ధిని సాధించింది?**
1. 18% 2. 31%
3. 12% 4. 37%

**22.దోమల ద్వారా వ్యాపించే జికా వైరస్ నుంచి ప్రజలను రక్షించేందుకు ప్రత్యేక టీకాను ఇటీవల ఏ దేశానికి చెందిన శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు?**
1. అమెరికా 2. బ్రిటన్
3. ఆస్ట్రేలియా 4. జర్మనీ

**23.కోడెక్స్ ఎలిమెంటరియస్ కమిషన్ (CAC) 46వ సమావేశం ఇటీవల ఎక్కడ నిర్వహించారు?**
1. జపాన్ 2. ఇటలీ
3. దుబాయ్ 4. ఈజిప్ట్

**24. ప్రాథమిక పశుపోషణ గణాంకాల వార్షిక నివేదిక 2023 ప్రకారం పాల ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం ఎన్నో స్థానంలో ఉంది?**
1. 4 వ స్థానం 2. 8 వ స్థానం
3. 13 వ స్థానం 4. 17 వ స్థానం

**25. ఈ క్రింది వాటిలో సరికాని అంశాన్ని గుర్తించండి?**
1. వాయు కాలుష్యం వల్ల భారత్ లో ఏటా 21.85 లక్షలు మంది మరణిస్తున్నారని జర్మనీలోనే మార్చ్ ప్లాంక్ ఇన్స్టిట్యూట్ ఫర్ కెమిస్ట్రీ శాస్త్రవేత్తల పరిశోధనలో పేర్కొనడం జరిగింది
2. ఈ వివరాలను ప్రముఖ వైద్య పత్రిక ద లాన్సెట్ హెల్త్ జనరల్ ప్రచురించింది
3. పరిశ్రమలు విద్యుత్ ఉత్పత్తి రవాణా వంటి రంగాలలో శిలాజ ఇంధనాల వల్ల జరుగుతున్న వాయు కాలుష్యం కారణంగా ప్రపంచవ్యాప్తంగా 51 లక్షల మంది మరణిస్తున్నారు.
4. వాయు కాలుష్యంలో దక్షిణ తూర్పు ఆసియా లో ఎక్కువగా మరణాలు చోటుచేసుకుంటున్నాయి
1. 1,3 మాత్రమే 2. 2,4 మాత్రమే
3. 1,4 మాత్రమే 4. 1,2 మాత్రమే

**26.లోక్‌సభ సెక్రటరీ జనరల్ యొక్క పదవీకాలం ఇటీవల పొడిగించడం జరిగింది. మరి అయితే ప్రస్తుతం లోక్‌సభ సెక్రటరీ జనరల్‌గాఈ క్రింది వారిలో ఎవరు బాధ్యతలు నిర్వహిస్తున్నారు?**
1. ఉత్పల్ కుమార్ సింగ్
2. ప్రవీణ్ కుమార్ సింగ్ 3. అనీష్ దయాల్ సింగ్
4. హరిచరణ్ సింగ్

**27. 2023 సంవత్సరంలో భూతాపం యొక్క పెరుగుదల ఎన్ని డిగ్రీలకు చేరిందని WMO తెల్పింది?**
1. 1.2° డిగ్రీలు 2. 2.4° డిగ్రీలు
3. 1.4° డిగ్రీలు 4. 2.5° డిగ్రీలు

**28. కీళ్లవాతానికి వాడే బారీ సిటీనిబ్ మందు ఇన్సులిన్ ఆధారిత టైప్ -1 మధుమేహాన్ని నియంత్రించగలదని ఇటీవల ఏ దేశ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు?**
1. జర్మనీ 2. ఆస్ట్రేలియా
3. అమెరికా 4. నెదర్లాండ్

**29. లీడర్షిప్ ఫర్ ఇండస్ట్రీస్ ట్రాన్సిషన్ 2.0 ప్రాజెక్టు ను ఇటీవల ఏ దేశాలు ప్రారంభించాయి?**
1. భారత్ -సౌదీ అరేబియా
2. భారత్ – స్వీడన్
3. భారత్ – అమెరికా 4. భారత్ – బ్రిటన్

**30. ప్రపంచ మృత్తికా దినోత్సవం ఏ తేదీన నిర్వహిస్తారు?**
1. డిసెంబర్ 3 2. డిసెంబర్ 4
3. డిసెంబర్ 5 4. డిసెంబర్ 6

**31.కాప్-28 సమావేశాలను ఇటీవల ఎక్కడ నిర్వహించారు**
1. దుబాయ్ 2. లండన్
3. న్యూయార్క్ 4. టోక్యో

**32.మిస్ ఇండియా యూఎస్ఏ-2023గా ఎవరు నిలిచారు.**
1. కేథరీన్ 2. రిజుల్ మైనీ
3. నిక్కి హెలీ 4. లిండా వైట్

**జవాబులు :**
1)1, 2)1, 3)1, 4)4, 5)1, 6)2, 7)1, 8)2, 9)2, 10)2, 11)1, 12)2, 13)3, 14)2, 15)1, 16)4, 17)2, 18)4, 19)1, 20)1, 21)2, 22)3, 23)2, 24)3, 25)4, 26)1, 27)3, 28)2, 29)2, 30)3 31)1, 32)2



యన్.జగదీష్,
ఫ్యాకల్టీ, S. V అకాడమీ,
తిరుపతి.

# భారతదేశ ఆర్థిక వ్యవస్థ

## APPSC గ్రూప్-1, 2 JL, DL

ఇండియన్ ఎకానమీలో పూర్వకాలము నుండి పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌కు ఒక ప్రత్యేకమైన స్థానం కలదు. 2వ ప్రపంచయుద్ధ కాలములో (1944) దేశంలో కరువు ఎక్కువగా ఉండటం వల్ల బ్రిటీష్ ప్రభుత్వం రేషన్ షాపులను ఏర్పాటు చేసి నిత్యావసర వస్తువులను పంపిణీ చేసింది.

- జాతీయ ఉత్పత్తి మరియు పంపిణీ పథకం ద్వారా 1957 శాశ్వత ప్రాతిపదికన ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రారంభించారు.
- 1960లో ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించారు.
- ఈ పథకం ద్వారా పేదలకు ఆహార భద్రత కల్పించారు.
- ప్రస్తుతం కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా నిర్వహిస్తున్నాయి.
- 1965 భారత ప్రభుత్వం ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియాను స్థాపించి దాన్యము సేకరణ, నిలువ చేయుట బాధ్యతలను రాష్ట్రాలకు అప్పగించింది.
- 1974లో రాష్ట్ర పౌర సరఫరాల కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసారు.
- 2007 నాటికి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు పొందినది.
- రేషన్ కార్డుల జారీ ద్వారా లబ్దిదారుల గుర్తింపు బాధ్యత రాష్ట్రాలకి అప్పగించారు.

**పౌర సరఫరాల కార్పోరేషన్ విధులు**

- రేషన్ షాపుల ఏర్పాటు
- ఎఫ్‌సిఐ నుండి దాన్యమును సేకరించుట.
- రైతుల నుండి దాన్యము సేకరించుట.
- లెవీ విధానంలో బియ్యం పంచదార సేకరించుట.
- పిడిఎస్ అక్రమాల నివారణకు చర్యలు చేపట్టుట.
- పెట్రోలు, కిరోసిన్ డీలర్లు, గ్యాస్ ఏజెన్సీలపై పూర్తి నియంత్రణ.
- 1983 ఎన్‌టిఆర్ ప్రభుత్వం 2 రూ. కిలోబియ్యం ప్రవేశపెట్టి పిడిఎస్ వ్యవస్థను గ్రామాలకు విస్తరించారు.
- 7వ పంచవర్ష ప్రణాళికా కాలంలో రాజీవ్‌గాంధీ అన్ని వర్గాల వారిని పిడిఎస్‌లో చేర్చాలని నిర్ణయించారు.
- 1992లో కేంద్రప్రభుత్వం పిడిఎస్ అక్రమాలను నియంత్రించుటకు ఆర్‌పిడిఎస్ (రివామ్ప్‌డ్ పిడిఎస్) పునర్ నిర్మిత ప్రజా పంపిణీ వ్యవస్థ అనే విధానమును అమలు చేసింది.
- ఆర్‌పిడిఎస్‌లో భాగంగా పప్పుధాన్యాలు, చిరు ధాన్యాలు, సబ్బులు, చింతపండును కూడా ఇవ్వాలని నిర్ణయించారు.
- పిడిఎస్ వ్యవస్థలో కేంద్రం 4 ప్రధాన వస్తువులను సరఫరా చేయును.
  1. బియ్యం 2) గోధుమ 3) పంచదార (4) కిరోసిన్. మిగిలినవి రాష్ట్రప్రభుత్వం సరఫరా చేయును.
- 1997 జూన్ 1న కేంద్రం టిడిపిఎస్ (టార్గెటెడ్-పిడిఎస్) లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రవేశపెట్టింది.

**టిడిపిఎస్ సంస్కరణలు**

- లబ్ధిదారులకు కూపన్స్ జారీ
- కిరోసిన్ రంగుమార్పు
- బిపిఎల్ వర్గాలకు నెలకు 20 కేజీల బియ్యం
- ఎపిల్ వర్గాలకు నెలకు 10 కేజీల బియ్యం
- విభిన్న వర్గాలకు విభిన్న కార్డులు
- అక్రమాలపై కఠినచర్యలు తీసుకోవడం.
- బోగస్ కార్డుల ఏరివేత
- మెరుగైన పథకాలను అమలు చేయుట
- 1998లో ఎ.పి. ప్రభుత్వం టిడిపిఎస్ సంస్కరణలను ప్రవేశపెట్టి పేదవారికి తెల్లరంగు కార్డులు ఇచ్చారు.
- దారిద్ర్యరేఖకు ఎగువన గలవారికి పింక్ కార్డులను జారీచేసారు.
- 1998 నుండి దశల వారీగా కూపన్లను జారీ చేసారు. 2005 జూన్ 26న దేశంలో మొదటిసారి ఐరిస్ బయోమెట్రిక్ విధానంలో లబ్దిదారుల ఫోటోలను సేకరించారు.
- రేషన్ కార్డుల లామినేషన్ ఎమ్ఐసిఆర్ కోడ్ (మాగ్నెటిక్ ఇంక్ కారెక్టర్ రికగ్నిషన్) ముద్రణ ఇంగ్లాండుకు చెందిన జాన్ డాగ్‌మ్యాన్ ఐరిస్ టెక్నాలజీని అభివృద్ధి చేసారు.
- రాష్ట్రంలో మొదటిసారిగా రంగారెడ్డిజిల్లా రాజేంద్రనగర్ మున్సిపాలిటీలో ప్రారంభించారు.
- ఐరిస్ ముఖ్యలక్ష్యం బోగస్ కార్డుల గుర్తింపు మరియు ఒకటికి మించి ఎక్కువ కార్డులు గలవారిని గుర్తించడం.
- ప్రతి రేషన్‌షాపు పనిరోజుల్లో విధులు సక్రమంగా నిర్వహించాలి.
- గ్రామాల్లో రేషన్ షాపులు ఉదయం గం.7.00 ల నుండి గం.11.00ల వరకు, సాయంత్రం గం.4.00ల నుండి గం.8.00ల వరకు పనిచేయాలి.
- అన్నపూర్ణ,అంత్యోదయ అన్న యోజన కార్డులను కేంద్రప్రభుత్వ కార్డులు అంటారు.
- జిల్లాలోని ఏ రేషన్ షాపు నుండి అయినా సరుకులు పొందుటకు దేశంలో మొదటిసారి ప్రాఫిటబిలిటి విత్ ఇన్ డిస్ట్రిక్ట్ అనే సదుపాయం కల్పించారు. ఒన్ నేషన్, ఒన్ కార్డ్ విధానమును నరేంద్రమోడీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అమలు చేస్తూ రేషన్ కార్డు కలిగిన లబ్దిదారుడు తాను నివసించు రాష్ట్రములో రేషన్ పొందే సదుపాయం కల్పించారు.
  ప్రాఫిటబిలిటి విత్ ఇన్ స్టేట్స్
- 2019 నుండి గ్రామ వాలంటీర్ల ద్వారా ఉచితంగా రేషన్ సరుకులను ఇంటింటికీ ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.
- ఎ.పి.లో పిడిఎస్ పంపిణీ వ్యవస్థలో 4,19,05,394 మంది రేషన్ లబ్దిదారులు ఉన్నారు.



## ఆంధ్రప్రదేశ్ - ప్రజా పంపిణీ వ్యవస్థ

- పట్టణాల్లో ఉదయం గం.8.00ల నుండి గం.12.00ల వరకు, సాయంత్రం గం.4.00ల నుండి రాత్రి గం.8.00ల వరకు పనిచేయాలి.
- భారత ప్రభుత్వం ప్రకారం ప్రతి 2000 మందికి ఒక రేషన్‌షాపు ఉండాలి.
- ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి 1423 మందికి లేదా ప్రతి 488 కార్డులకు ఒక రేషన్ షాపు కలదు.
- గ్రామాల్లో సగటున ప్రతి 400 నుండి 450 వరకు తెల్ల కార్డులు, 50 పింక్ కార్డులకు సగటున ఒక షాపు కలదు.
- పట్టణాల్లో సగటున ప్రతి 500 నుండి 550 తెల్లకార్డులు, 250 పింక్ కార్డులకు ఒక షాపు కలదు.
- కార్పోరేషన్ పరిధిలో 600 నుండి 650 తెల్ల కార్డులు, 250 పింక్ కార్డులకు సగటున ఒక షాపు కలదు.
- 2014 డిసెంబరు నాటికి దేశంలో రేషన్ షాపులు 4.95 లక్షలు కలవు.
- భారతదేశంలో అత్యధిక రేషన్ షాపులు గల రాష్ట్రం ఉత్తరప్రదేశ్
- 2022 నాటికి ఎ.పి.లో రేషన్ షాపులు సంఖ్య 29794
- 2022 ఆర్థిక సర్వే ప్రకారం రేషన్ షాపుల సంఖ్య ప్రకారం ర్యాంకులు ఇలా ఉన్నాయి.
  ర్యాంకు-1 అనంతపురం 1645
  ర్యాంకు-2 శ్రీకాకుళం 1603
  ర్యాంకు-3 తిరుపతి 1457
  చివరిస్థానం - మన్యం 578
- రాష్ట్ర జనాభాలో 94% ప్రజలు రేషన్ షాపుల ద్వారా లబ్ధి పొందుతున్నారు.
- రాష్ట్రంలో 4 రకాల రేషన్ షాపులు కలవు.
- తెల్లకార్డులు, పింక్ కార్డులను రాష్ట్ర ప్రభుత్వ కార్డులు అంటారు.
- 2021 ఫిబ్రవరి నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పంపిణీ వాహనాలు సరుకులు ఇంటివద్దకే చేర వేయును.
- ఈ విధానం ద్వారా లబ్దిదారుల సంఖ్య 84% నుండి 94%కు పెరిగింది.
- రేషన్ కార్డుకు ధరఖాస్తు చేసిన 21 రోజులలో కొత్త కార్డులను గ్రామ సచివాలయం ద్వారా జారీ చేయడంలో దేశంలో ఏ.పి. ప్రథమంగా నిలిచింది.
- 2023-24 సంవత్సరానికి ఆహార మరియు పౌర సరఫరాల శాఖకు 3,725 కోట్ల రూపాయల కేటాయింపును అమలు చేసారు.

**రేషన్ కార్డులు - అర్హతలు**

**తెల్లరంగు బియ్యం కార్డులు**

- గ్రామీణ కుటుంబ వార్షిక ఆదాయం రూ. 1,20,000/-లకి మించరాదు. పట్టణ కుటుంబాలకు రూ.1,44,000లోపు సంవత్సర ఆదాయం ఉండాలి.
- ప్రభుత్వ ఉద్యోగం గల కుటుంబాలు రిటైర్‌మెంట్ తరువాత పెన్షన్ పొందువారు అనర్హులు.
- కరెంటు బిల్లు సగటు వినియోగం 300 యూనిట్లు మించరాదు.
- మెట్ట 10 ఎకరాలు, మాగాణి 3 ఎకరాలు, రెండూ కలిపి 10 ఎకరాలకు మించరాదు.
- పట్టణ ప్రాంతాల్లో 1000 చదరపు అడుగుల కంటే తక్కువ కలిగి ఉండాలి.
- ఆటో, టాక్సీ, ట్రాక్టర్ మినహాయించి కుటుంబాలలో ఎవరికీ 4 చక్రాల వాహనం ఉండరాదు.
- వివిధ ప్రభుత్వ శాఖలలోని పారిశుద్ధ్య కార్మికులకు అర్హత ఉంటుంది.
- ఆదాయ పన్ను చెల్లింపు కుటుంబాలకు వర్తించదు.
- 2022 నవంబర్ నాటికి కార్డుల సంఖ్య అధికంగా గల జిల్లాల ర్యాంకులు ఇలా ఉన్నాయి.
  ర్యాంకు-1 నెల్లూరు
  ర్యాంకు-2 ప్రకాశం
  ర్యాంకు-3 శ్రీకాకుళం
- 2018-19 నాటికి పింక్ కార్డులసంఖ్య 14.8 లక్షలు
- అత్యధిక పింక్ కార్డులు గల జిల్లా తూర్పు గోదావరి
- అన్నపూర్ణకార్డులు 1999లో కేంద్రం ప్రతిపాదించింది.
- 2000 సం. మే 1న ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించారు.
- దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న 59 సం.లు నిండి వృద్దాప్య ఫించన్ లేనివారికి అన్నపూర్ణ కార్డులు ఇస్తారు.
- ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ఇస్తారు.
- 2021 నవంబరు నాటికి కార్డుల సంఖ్య 7000 రాష్ట్రంలో ఉంటే దేశవ్యాప్తంగా మొత్తం కార్డులు 10 లక్షలు.

**అంత్యోదయ అన్నయోజన (ఏఏవై)**

- 2000 డిసెంబరు 25 కేంద్రప్రభుత్వం ప్రారంభించినది.
- దారిద్ర్య రేఖకు మరింత దిగువన ఉన్నవారికి ఇస్తారు.

**అంత్యోదయ అన్నయోజన లబ్ధిదారులు**

- ప్రత్యేక గిరిజన, సంచార తెగల కుటుంబాలు
- సమాజ మద్దతు గాని, కుటుంబ సహాయం లేనివారికి, వితంతువులకు, ఒంటరి మహిళలు
- లైంగిక దాడి లేదా హింసకు గురైన మహిళా బాధితులు
- యస్‌సి., యస్‌టి. చట్టం 1989 క్రింద హత్యాచారాల బాధిత కుటుంబాలు.
- తీవ్రమైన వ్యాధులు కలిగినవారు
- 60 సంవత్సరాలు వయస్సు పైబడినవారు
- పట్టణ మరియు గ్రామీణ ఆదరణ లేని ఒంటరివాళ్ళు
- ఆకలి చావులు సంభవించిన కుటుంబాలు
- భూమి లేని వ్యవసాయ కార్మికులు

**రాష్ట్రాల వారీ ఈ కార్డుల సంఖ్యను బట్టి ర్యాంకులు**

ర్యాంకు-1 ఉత్తరప్రదేశ్
ర్యాంకు-2 మహారాష్ట్ర
ర్యాంకు-3 బీహార్
ర్యాంకు-4 ఆంధ్రప్రదేశ్

- ఆంధ్రప్రదేశ్‌లో అధిక కార్డులు గల జిల్లా - అల్లూరి సీతారామరాజు

**గణాంక వివరాలు**

| కార్డుల సంఖ్య | 2022 నవంబర్ | శాతం |
|---|---|---|
| తెలుపుకార్డులు | 137.06 లక్షలు | 94% |
| అంత్యోదయ | 9.08 లక్షలు | 5.9% |
| అన్నపూర్ణ | 0.07 లక్షలు | 0.1% |
| **మొత్తం కార్డులు** | **146.14 లక్షలు** | **100%** |

**తెల్లకార్డులు**

- నెలకు కుటుంబంలోని ఒక వ్యక్తికి గరిష్టంగా 5 కెజీలు, కుటుంబానికి గరిష్ట పరిమితి నెలకు 25 కె.జీలు.

**ఏఏవై కార్డులు**

- నెలకు 35 కేజీలు 1 కేజీ ధర 1.00

**అన్నపూర్ణ కార్డు**

- నెలకు 10 కేజీలు ఉచితం
- అన్నికార్డులు కలవారికి గోధుమపిండి 1 కేజీ 16.50రూ.
- 1 కేజీ పంచదార కేజీ రూ.13.50 పైసలు
- తెల్లకార్డులు మరియు ఏఏవై కార్డులకు నెలకు 1 లీ
- పామాయిల్ 1 లీ. రూ.50. (దిగుమతిపై ఆధారపడి ఉంటుంది)
- పట్టణ ప్రాంతాలలో నెలకు 4 లీ. ఇవ్వబడును.
- కందిపప్పు 1 కేజీ రూ.67, రాగులు నెలకు 3 కేజీలు రూ.1, జొన్నలు కార్డుకు 2 కేజీలు రూ.1తో ఇవ్వబడును.



Dr.M.Reddi Ramu,
Proffessor
Viswam Eng ineering
College, Angallu

APPSC,TSPSC
గ్రూప్-1, 2

# జనరల్ సైన్స్

PREVIOUS PAPERS

**1. ఫ్రిజ్ నుండి తీసిన ఆపిల్ కంటే పుచ్చకాయ ఎక్కువ సేపు చల్లగా ఉండటానికి కారణం?**
1. అది పరిమాణంలో పెద్దగా ఉంటుంది కాబట్టి ఎక్కువ పదార్థం కలిగి ఉంటుంది.
2. అది ఎక్కువ విశిష్ట ఉష్ణం ఎక్కువగా ఉండే నీటిని కలిగి ఉంటుంది.
3. వాతావరణంలో ఉండే వేడిని పరావర్తనం చేసే ఆకుపచ్చ రంగును ఎక్కువగా కలిగి ఉంటుంది.
4. ఉష్ణాన్ని లోపలకు ప్రవేశింపనీయని దళసరి తొక్కను కలిగి ఉంటుంది.

**2. కింది వాటిలో ఏ శబ్ద పౌనఃపున్యము సాధారణ మానవ చెవికి వినిపించదు?**
1. 25 2. 1200
3. 15000 4. 30000

**3. వెన్న తీసిన పాల యొక్క విశిష్ట సాంద్రత ఎంత?**
1. వెన్న తీయని పాలకంటే ఎక్కువ
2. వెన్న తీయని పాలకంటే తక్కువ
3. ఏమీతేడా ఉండదు
4. విశిష్ట సాంద్రత నీటి కంటే తక్కువ

**4. క్రింది వానిలో ఏది సమానమైన బరువును పోల్చినపుడు ఎక్కువ కెఫిన్‌ను కలిగి ఉంటుంది?**
1. కాఫీ బీన్స్ 2. తేయాకు
3. కాఫీ చాక్లెట్ 4. మిల్క్ చాక్లెట్

**5. ఒక శాంకవ కుప్పెలో ఉన్న జింక్‌కు హైడ్రాలిక్ ఆమ్లాన్ని కలిపి మండుతున్న అగ్గిపుల్లను కుప్పె ముఖ ద్వారం వద్ద ఉంచితే ఏం జరుగుతుంది?**
1. కుప్పెలోని వాయువు దహనం కావడం వల్ల మంట అంటుకుంటుంది.
2. అగ్గిపుల్ల ఆరిపోతుంది.
3. అగ్గిపుల్ల మామూలుగా మండుతుంది
4. అగ్గిపుల్ల బలహీనంగా మండుతుంది.క

**6. అమెరికాలోని లిబర్టీ విగ్రహం ఆకుపచ్చ రంగులో ఉండడానికి కారణం?**
1. రాగి క్షయకరణము
2. రాగి ఆక్సీకరణ చెందడం
3. ఆకుపచ్చ పెయింట్ ఉపయోగించడం
4. ప్రతి 30 ఏళ్ళకు ఒకసారి రంగు పాలిష్ వేస్తారు.

**7. క్రింది వానిలో ఏ మొక్కల్లో పత్రహరితము ఉండదు?**
1. నాగజెముడు పొర (కాక్టస్)
2. ఆర్కిడ్
3. బంగారుతీగ (కస్కూట లేక డాడర్)
4. అత్తిపత్తి

**8. క్రింది వానిలో ఏది పుట్టుకతో వచ్చే వ్యాధి?**
1. సికిల్ సెల్ రక్తహీనత 2. కుష్టు
3. పార్కిన్‌సన్ వ్యాధి 4. క్రోన్ వ్యాధి

**9. కండర పుష్టికి అథ్లెటిక్ క్రీడాకారులకు ఇది కావాలి?**
1. అధిక కాలరీలు కలిగిన ఆహారం
2. అధిక విటమిన్‌లు కలిగిన ఆహారం
3. అధిక గ్లూకోజ్ కలిగిన ఆహారం
4. అధిక ప్రోటీన్ కలిగిన ఆహారం

**10. మానవ ఊపిరితిత్తిలోని శ్వాసనాళాలను మొత్తాన్ని విడదీసి పరిస్తే అది ఎంత విస్తీర్ణం అవుతుంది?**
1. పెద్ద స్టేడియం 2. టెన్నిస్ కోర్టు
3. ఫుట్‌బాల్ మైదానం 4. చిన్న గది

**11. ఒక చెక్కముక్క మరియు ఒక ఇనుపముక్కలను కింది వానిలో 15 నిమిషాల పాటు ఉంచి బయటకి తీసి స్పృశిస్తే ఏది చల్లగా ఉంటుంది?**
1. చెక్క 2. ఇనుము
3. రెండూ చల్లదనములో సమానంగా ఉంటాయి
4. వాతావరణంపై ఆధారపడి ఉంటుంది.

**12. సున్నపురాయిని (కాల్షియం కార్బోనేట్) పరీక్ష నాళికలో ఉంచి సారాయి దీపంతో వేడిచేస్తూ, ఒక మండే అగ్గిపుల్లను పరీక్ష నాళిక ముఖం వద్ద ఉంచినపుడు ఏం జరుగుతుంది?**
1. మంట ఆరిపోతుంది
2. అగ్గిపుల్ల మరింత ప్రకాశవంతంగా మండుతుంది
3. అగ్గిపుల్ల అదే ప్రకాశంతో మండుతుంది
4. అగ్గిపుల్ల ఆరిపోతుంది.

**13. ముక్కిపోవటం ఒక**
1. క్షయకరణ చర్య 2. ఆక్సీరణ చర్య
3. తటస్థీకరణ చర్య
4. ఇచ్చిన సమాధానాలు ఏవీ కావు

**14. వాహనాలకు ఉండే రియర్ వ్యూ మిర్రర్**
1. సమతల అద్దం
2. పుటాకార అద్దం 3. కుంభాకార అద్దం
4. సగం పుటాకార, సగం కుంభాకార అద్దం

**15. జ్వలించే బల్బులలో టంగ్‌స్టన్ ఫిలమెంట్ ఎందుకు ఉపయోగిస్తారు?**
1. అధిక విశిష్ట నిరోధము మరియు అధిక ద్రవీభవన స్థానం
2. తక్కువ విశిష్ట నిరోధము మరియు అధిక ద్రవీభవన స్థానం
3. అధిక విశిష్ట వాహకత
4. తక్కువ విశిష్ట వాహకత

**16. కిరణజన్య సంయోగక్రియ జరగటానికి కింది వానిలో ఏ పదార్థం అవసరమవుతుంది?**
1. ఆక్సిజన్ 2. పత్రహరితము
3. గ్లూకోజ్ 4. హైడ్రోజన్



## విద్యుత్‌తీగపై నిలుచున్న పక్షికి కరెంట్‌షాక్ ఎందుకు తగలదు?

**17. కింది వానిలో ఏది ఆహారనాళం యొక్క అత్యంత పొడవైన భాగం?**
1. ఆహారవాహిక 2. పెద్దప్రేగు
3. చిన్నప్రేగు 4. కడుపు

**18. క్వాషియార్కర్ వ్యాధి దీనివలన కలుగుతుంది?**
1. ప్రొటీన్ లోపం 2. విటమిన్ లోపం
3. కార్బోహైడ్రేడ్ లోపం 4. నీటిలోపం

**19. క్రింది వాటిలో ఏది పరాన్న జీవి?**
1. ఈస్ట్ 2. కుక్కగొడుగు
3. కస్కుట 4. జలగ

**20. గుండెలోని ఏ భాగంలోని రక్తంలో తక్కువ ఆక్సిజన్ ఉంటుంది?**
1. కుడి కర్ణిక 2. కుడి జఠరిక
3. ఎడమ కర్ణిక 4. ఎడమ జఠరిక

**21. వేరు పీడన పరిమాణం ఏ కాలంలో తక్కువగా ఉంటుంది?**
1. వేసవికాలం 2. శీతాకాలం
3. వర్షాకాలం 4. ఆకులు రాలుకాలం

**22. పళ్ళను మగ్గించడానికి ఏ వాయువును ఉపయోగిస్తారు?**
1. జైలిన్ 2. బ్రోమిన్
3. క్లోరిన్ 4. ఎథిలీన్

**23. దయాబెటిస్‌కు సంబంధించిన గ్రంథి ఏది?**
1. థైరాయిడ్ 2. ప్లీహం
3. క్లోమం 4. కాలేయం

**24. కింది వానిలో ఏది గ్రీన్ హౌస్ ప్రభావానికి (హరితగృహ గుణానికి) ప్రధాన కారణము**
1. మీథేన్ 2. కార్బన్ డై ఆక్సైడ్
3. క్లోరో ఫ్లోరో కార్బన్‌లు 4. నీటి ఆవిరి

**25. సింఖోనా మొక్కలో ఏ భాగాన్ని మలేరియా చికిత్సకు ఉపయోగిస్తారు?**
1. ఆకులు 2. వేళ్ళు
3. బెరడు 4. విత్తనం

**26. హరిత చర్యలలో భాగంగా భారత నౌకాదళము, కింది దానిలో సౌరశక్తి ఫలకాలను ఏర్పాటు చేసింది?**
1. ఐఎన్ఎస్ విక్రమాదిత్య
2. ఐఎన్ఎస్ విరాట్ 3. ఐఎన్ఎస్ కల్వరి
4. ఐఎన్ఎస్ సర్వేక్షక్

**27. జీవులన్నిటిలో ప్రాథమిక నిర్మాణాత్మక ప్రమాణము ఏది?**
1. కణము 2. కేంద్రము
3. డి.ఎన్.ఏ. 4. క్రోమోజోమ్

**28. క్రింది వాటిలో ఏది వైరస్ ద్వారా వచ్చు వ్యాధి?**
1. మలేరియా 2. టైఫాయిడ్
3. హెర్పెస్ 4. డిఫ్తీరియా

**29. హైడ్రో పోనిక్స్ అనగా ఏమి?**
1. నీటి మట్టాన్ని అంచనా వేసే శాస్త్రము
2. మట్టి లేకుండా ఇసుక, గులక, లేక ద్రవములో నిజపోషకాలను అందించటం ద్వారా మొక్కలను పెంచడము
3. భూమిలో నీటి ప్రవాహాలను గుర్తించే శాస్త్రము
4. నీటిలో తేలియాడే మొక్కల గురించిన శాస్త్రము

**30. సంతృప్త హైడ్రోకార్బన్లను దహనము చేస్తే సాధారణముగా ఏవి లభిస్తాయి?**
1. కర్బనము, నీరు మరియు వేడిమి
2. కర్బనము మరియు వేడిమి
3. బొగ్గుపులుసు వాయువు, నీరు మరియు వేడిమి
4. బొగ్గు పులుసు వాయువు మరియు వేడిమి మాత్రమే

**31. క్రింది వానిలో ఏది వృక్ష కణాలలో ఉంటుంది కానీ జంతు కణాలలో ఉండదు?**
1. కణ కవచం 2. రిక్తికలు
3. ప్మాస్మా పొర 4. గాల్జి సంక్లిష్టాలు

**32. క్రింది వానిలో ఏ పదార్థాలు తిన్న తరువాత ఒక వ్యక్తికి ఎక్కువ దాహం వేస్తుంది?**
1. ఒక ఆపిల్
2. ఒక ఉప్పు కలిగిన చిప్స్ పాకెట్
3. ఉప్పు లేకుండా ఉడికించిన ఆలుగడ్డ
4. ఉప్పు లేకుండా ఉడికించిన గుడ్డు.

**33. పురుగులను తినే పక్షి ముక్కు ఎలా ఉంటుంది?**
1. పొట్టిగా మరియు బలహీనంగా
2. పొట్టిగా మరియు బలంగా
3. పొడవుగా మరియు పదునుగా
4. వెడల్పుగా మరియు బలంగా

**34. మంచు కరుగుతున్నపుడు దాని ఉష్ణోగ్రత ఏమవుతుంది?**
1. నిలకడగా ఉండదు 2. పెరుగుతుంది
3. తగ్గుతుంది 4. స్థిరంగా ఉంటుంది

**35. క్రిందివానిలో దేని పిహెచ్ విలువ సున్నాకి దగ్గరగా ఉండవచ్చును.**
1. స్వచ్ఛజలం 2. ఉప్పునీరు
3. పాలు
4. బ్యాటరీలో ఉపయోగించే ఆమ్లము

**36. వెనిగర్ అనగా**
1. మెథనోయిక్ ఆమ్లం 2. ఫార్మిక్ ఆమ్లం
3. కార్బోలిక్ ఆమ్లం 4. ఎసిటిక్ ఆమ్లం

**37. అచ్చు పనికి వాడే అచ్చు లోహములో ఇది ఉంటుంది?**
1. ఉక్కు 2. నికెల్
3. సీసము 4. బిస్మత్

**38. ఎవరైనా అసిడిటి సమస్యతో బాధ పడుతుంటే వెంటనే ఉపశమనం కలగాలంటే, ఒక గ్లాస్ నీళ్ళలో కింది పదార్థము ఒక టీ స్పూన్ వేసుకొని తాగాలి?**
1. చక్కెర 2. టేబుల్ ఉప్పు
3. బలహీనమైన క్షారము 4. బలమైన క్షారము

**39. వైరస్‌లో ఇది ఉంటుంది.**
1. నీరు 2. కార్బోహైడేట్
3. విటమిన్ 4. న్యూక్లియిక్ ఆమ్లము

**40. బట్టలపై ఉన్న మొండి కాఫీ మరకలను దీనితో చక్కగా తొలగించవచ్చును?**
1. నీరు 2. నిమ్మరసం
3. సోడియం హైపో క్లోరైడ్ 4. పెట్రోల్

**41. ఈ క్రింది వాటిలో ఏది కందెనగా వాడతారు?**
1. గ్రాఫైట్ 2. చెక్క
3. ఇనుము 4. టంగ్‌స్టన్

**42. ఒక ఎక్కువ వోల్టేజ్ కల విద్యుత్ తీగపై నిలుచున్న పక్షికి కరెంట్ షాకు ఎందుకు తగలదు?**
1. కరెంటు ప్రవహించకుండా పక్షి శరీరానికి నిరోధకత ఉంటుంది.
2. కరెంటు అతి తక్కువ మార్గము అయిన ఎలక్ట్రిక్ కేబుల్ ద్వారా వెళుతుంది.
3. పక్షి యొక్క ఈకలు కరెంటు షాకు నుండి రక్షణ ఇస్తాయి
4. పక్షి కాళ్ళ మధ్య పొటన్షియల్ (వోల్టేజ్) భేదము లేదు.

**43. ఒక సాధారణ ఆరోగ్యవంతమైన వ్యక్తికి దృష్టి కోణము ఎంత ఉంటుంది?**
1.60 2. 90 3. 120 4. 135

**44. ఈ క్రింది వాటిలో ఏది ఒక శాశ్వత అయస్కాంతము యొక్క ఉత్తర ధృవానికి ఆకర్షింపబడుతుంది?**
1. ఇంకొక శాశ్వత అయస్కాంతము యొక్క ఉత్తర ధృవము
2. శాశ్వత అయస్కాంతము కాని ఒక ఇనుప ముక్క
3. ధనాత్మక ఆవేశము గల ఒక గాజు కడ్డీ
4. ఋణాత్మక ఆవేశము గల ఒక రబ్బరు కడ్డీ

**జవాబులు :** 1)2, 2)4, 3)1, 4)2, 5)1, 6)2, 7)3, 8)1, 9)4, 10)2, 11)311)2, 12)1, 13)2, 14)3, 15)1, 16)2, 17)3, 18)1, 19)3,1, 20)1,2,21)3, 22)4,23)3, 24)3.25)3 26)4, 27)1, 28)3, 29)2, 30)3, 31)1, 32)2, 33)3, 34)4, 35)4, 36)4, 37)3&4, 38)3, 39)4, 40)2&3 41)1, 42)4, 43)1, 44)2,



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# ఎకానమి

## APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

(గత వారం తరువాయి...)

**పదవ పంచవర్ష ప్రణాళిక (2002-07) :**

పేదరికాన్ని 21%కి తగ్గించడం, 800 కోట్ల రూపాయల పెట్టుబడుల ఉపసంహరణ మరియు ఏటా ఎఫ్‌డిఐలు 7.5 బిలియన్ డాలర్లు పెరిగేలా చూడడం ఈ ప్రణాళిక ప్రధాన ఉద్ధేశ్యాలుగా ఉన్నాయి.

ఆర్థికాభివృద్ధి సాధనకు ఈ ప్రణాళికలో 11 రకాల నిర్ధిష్టమైన మరియు పర్యవేక్షించదగిన లక్ష్యాలను ఏర్పరిచారు. అవి :

1. పేదరికం నిష్పత్తిని 2007 నాటికి 5% పాయింట్లు మరియు 2012 నాటికి 15% పాయింట్లు తగ్గించడం.
2. నాణ్యమైన ఉపాధి కల్పన.
3. 2007 నాటికి పిల్లలందరూ 5 సంవత్సరాల పాఠశాల విద్యను పూర్తి చేయడం.
4. వేతనాలు, అక్షరాస్యతలో లింగ భేదాన్ని కనీసం 50% తగ్గించడం.
5. దశాబ్దకాలంలో (2001-2011) జనాభా పెరుగుదలరేటు 16.2% సాలీనా 1.62%కి తగ్గించడం.
6. అక్షరాస్యతా రేటును 75%కి పెంచడం.
7. శిశు మరణాల రేటును 2007 నాటికి ప్రతి 1000 జననాలకు 45కి 2012 నాటికి 28కి తగ్గించడం.
8. ప్రసూతి మరణాల రేటును ప్రతి వెయ్యి జననాలకు 22కి, 2012 నాటికి 11కి తగ్గించడం.
9. అటవీ విస్తీర్ణాన్ని 2007 నాటికి 25%కి, 2012 నాటికి 33%కి పెంచడం
10. అన్ని గ్రామాలకు త్రాగునీటిని అందుబాటులో ఉంచడం.
11. కలుషిత నదీజలాలను 2012 నాటికి శుద్ధి చేయడం.

**10వ ప్రణాళిక - కేటాయింపులు :**

ఈ ప్రణాళికలో అధిక మొత్తంలో నిధులను విద్యుత్ (శక్తి)పై 26.5% కేటాయించారు. కానీ వాస్తవంగా అయిన వ్యయంలో మొదటి స్థానం సాంఘిక సేవలపై 27% కేటాయించారు. రవాణా, సమాచారంపై 21.3%, వ్యవసాయం, నీటిపారుదలపై 18.7% నిధులను కేటాయించారు. అతి తక్కువ కేవలం 4% నిధులను పరిశ్రమలు, ఖనిజాలపై కేటాయించారు.

**10వ ప్రణాళిక-వివిధ కార్యక్రమాలు :**

1. బాలికలను చదువువైపు ఆకర్షించేలా ప్రోత్సహించడం కోసం ప్రాథమిక స్థాయిలో బాలికల విద్యకోసం జాతీయ కార్యక్రమం (నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ ఎడ్యుకేషన్ ఆఫ్ గర్ల్స్ ఎట్ ఎలిమెంటరీ లెవల్) ను జులై 2003లో ప్రారంభించారు.
2. మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం 2003లో పురా (గ్రామీణ ప్రాంతాలలో పట్టణ సౌకర్యాల సదుపాయం) నమూనాను రూపొందించారు. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ మూడు సంవత్సరాలు (అనగా 2004-05 నుండి 2006- 07 వరకు) పైలెట్ ప్రాతిపదికన పురా పథకాన్ని అమలు చేశారు. గ్రామీణ ప్రాంతాలలో పట్టణ సౌకర్యాలు మరియు జీవనోపాధి అవకాశాలను అందించడం మరియు గ్రామీణ మరియు పట్టణ అంతరాన్ని తగ్గించడం ఈ పథకం యొక్క ప్రాథమిక లక్ష్యం.
3. 2004 లో ఎం.ఎస్. స్వామినాథన్ అధ్యక్షతన జాతీయ రైతు కమిషన్ జాతీయ పనికి ఆహారపథకం ప్రారంభించారు. ఆగష్టు 2004లో ప్రభుత్వం కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయాల పథకాన్ని ప్రధానంగా యస్.సి., యస్.టి., ఓ,బి.సి. మరియు మైనారిటీలకు చెందిన బాలికల కోసం అప్పర్ ప్రైమరీ స్థాయిలో రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం కోసం ప్రారంభించినది.
4. భారత్ నిర్మాణ్ యోజన పథకం 2005లో ప్రారంభించబడినది. ఇందులో ఆరు కీలకమైన అంశాలు ఉన్నాయి. అవి త్రాగునీరు, నీటిపారుదల, రోడ్లు, టెలిఫోన్ కనెక్టివిటీ, గ్రామీణ విద్యుదీకరణ మరియు గృహ నిర్మాణం.
5. జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ నగర పునర్నిర్మాణ యోజన పథకం మన్మోహన్ సింగ్ గారిచే డిసెంబరు 3, 2005న ప్రారంభించబడినది. పట్టణాలలోని జీవన ప్రమాణాలు, మౌళిక సదుపాయాలను మెరుగు పరచడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం.
6. అన్ని గ్రామీణ గృహాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడం కోసం రాజీవ్ గాంధీ గ్రామీణ విద్యుదీకరణ యోజన పథకాన్ని మార్చి 18,2005లో ప్రారంభించారు. ఇదే సంవత్సరంలో జననీ సురక్ష యోజన పథకం ప్రారంభించబడినది. గర్భిణీ స్త్రీలలో సంస్థాగత ప్రసవాన్ని ప్రోత్సహించడం ద్వారా మాతా మరియు శిశు మరణాలను తగ్గించే లక్ష్యంతో అమలు చేయడమైనది. అలాగే జాతీయ గ్రామీణ ఆరోగ్యమిషన్ (నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ - ఎన్ఆర్‌హెచ్ఎమ్) ను ఏప్రిల్ 12న ప్రారంభించారు. గ్రామీణ ప్రజలకు ముఖ్యంగా బలహీన వర్గాలకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందించడం ఈ పథకం ఉద్దేశ్యం.
7. గ్రామీణ కుటుంబ సభ్యులకు ఆర్థిక సంవత్సరంలో 100 రోజుల వేతన ఉపాధికి చట్టపరమైన హామీని ఇస్తూ సెప్టెంబరు, 2005లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను ఏర్పాటు చేసారు. పట్టణాల్లోని మధ్యతరగతి ప్రజలకు గృహనిర్మాణం కోసం రాజీవ్ స్వగృహ పథకం 2006లో ఏర్పాటు చేశారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ళు పథకం ఏర్పాటు చేసారు.

**ప్రాక్టీస్ బిట్స్ :**

**22. పదవ పంచవర్ష ప్రణాళిక లక్ష్య వృద్ధి రేటు ఎంత?**
ఎ. 7.1% బి. 8.1% సి. 9.1% డి. 6.8%
జవాబు : బి

**23. పదవ ప్రణాళిక రూపకర్త ఎవరు?**
ఎ. మధు దండావతే బి. ప్రణబ్ ముఖర్జీ
సి. కె.సి. పంత్ డి. లక్డావాలా
జవాబు : సి

## ప్రాక్టీస్ ప్రశ్నలు

**24. భారత్ నిర్మాణ్ యోజన ఏ సంవత్సరంలో ఏర్పాటైంది?**
ఎ. 2005 బి. 2006
సి. 2007 డి. 2012-13
జవాబు : ఎ

**25. జననీ సురక్షా యోజన పథకం ఏ ప్రణాళికలో ప్రారంభమైనది?**
ఎ. 6వ ప్రణాళిక బి. 9వ ప్రణాళిక
సి. 12వ ప్రణాళిక డి. 10వ ప్రణాళిక
జవాబు : డి

**26. పదవ ప్రణాళిక కింది వానిలో దేనికి ప్రాధాన్యత ఇవ్వబడినది?**
ఎ. సమ్మిళితవృద్ధి
బి. సమానత్వం, సామాజిక న్యాయం, నాణ్యమైన మానవవనరులు సి. స్వావలంబన
డి. సుస్థిరవృద్ధి, ఆర్థిక స్వావలంబన, గరీబీ హఠావో
జవాబు : బి

**27. గ్రామీణ ప్రాంతాల్లో పట్టణ సౌకర్యాల సదుపాయం (పురా) నమూనాను ఎవరు రూపొందించారు?**
ఎ. దేవగౌడ బి. మన్మోహన్ సింగ్
సి. వాజ్‌పేయి డి. ఎపిజె అబ్దుల్ కలాం
జవాబు : డి

**28. అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ (ఆత్మా)పథకాన్ని ఏ ప్రణాళికా కాలంలో ప్రవేశపెట్టారు?**
ఎ. 5వ ప్రణాళిక బి. 7వ ప్రణాళిక
సి. 9వ ప్రణాళిక డి. 10వ ప్రణాళిక
జవాబు : డి

**29. పదవ ప్రణాళికలో ఈ క్రింది ఏ అంశంపై అధిక వనరులను కేటాయించారు?**
ఎ. పరిశ్రమలు, ఖనిజాలు బి. విద్యుత్
సి. సామాజిక సేవలు డి. రవాణా, సమాచారం
జవాబు : సి

**30. నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ (ఎన్ఆర్‌హెచ్ఎమ్) ఏ సంవత్సరంలో ప్రారంభించారు?**
ఎ. ఏప్రిల్ 12,2005 బి. ఫిబ్రవరి 12, 2005
సి. డిసెంబరు 12, 2005 డి. ఏప్రిల్ 6, 2005
జవాబు : ఎ

**31. గ్రామీణ అవస్థాపనా సౌకర్యాల కోసం ఏర్పాటు చేయబడిన భారత్ నిర్మాణ్ యోజనలో లేని అంశాన్ని క్రింది వానిలో గుర్తించుము.**
ఎ. గృహవసతి బి. టెలిఫోన్
సి. విద్యుత్ డి. విద్య
జవాబు : డి

**పదకొండవ పంచవర్ష ప్రణాళిక (2007-12) :**

- ఈ ప్రణాళిక వ్యవధి 2007 నుండి 2012 వరకు మన్మోహన్ సింగ్ నాయకత్వంలో ఉంది.
- ప్రణాళిక వ్యవధి : 2007-12
- ప్రణాళికా సంఘం అధ్యక్షులు : మన్మోహన్ సింగ్
- ఉపాధ్యక్షులు: మాంటెక్ సింగ్ అహ్లూ వాలియా
- ప్రణాళికా రూపకర్త : మాంటెక్ సింగ్ అహ్లూ వాలియా
- వ్యూహము : ఎల్‌పిజి
- ప్రణాళిక ప్రధాన థీమ్ : వేగవంతమైన మరింత సమగ్రమైన మరియు స్థిరవృద్ధి
- వృద్ధిరేటు లక్ష్యం : 9%
- నమోదైన వృద్ధి రేటు: 8.1%

**లక్ష్యాలు :**

1. స్థూల జాతీయోత్పత్తిలో 9% వృద్ధి
2. పేదరిక నిర్మూలన 3. ఉపాధి కల్పన
4. విద్య, వైద్య సదుపాయాల విస్తరణ
5. సమ్మిళిత వృద్ధి
6. మౌళిక సదుపాయాల కల్పన

ఈ ప్రణాళికలో విద్యపై అత్యధిక కేటాయింపులు చేయటం వల్ల ఈ ప్రణాళికను విద్యా ప్రణాళిక అంటారు. సత్వర, సమ్మిళిత వృద్ధి భావనను ఈ ప్రణాళికలో మొదటి సారిగా ఉపయోగించారు.

నిరుద్యోగితను 5% తగ్గించడం, అడవుల విస్తీర్ణాన్ని 33%కి పెంచడం, వ్యవసాయోత్పత్తుల వృద్ధికి రెండవ హరిత విప్లవాన్ని సాధించడం, లింగ అసమానత తగ్గింపు, పర్యావరణ సమతుల్యత వ్యవసాయ వృద్ధి రేటును 4%, పరిశ్రమలు 10%, సేవల వృద్ధిరేటు 9%కి పెంచడం, సంతానోత్పత్తి రేటును 2.1%కి తగ్గించడం ఇతర ముఖ్యమైన లక్ష్యాలు.

**కేటాయింపులు :** ఈ ప్రణాళిక వ్యయం రూ. 36,44,718 కోట్లు. అత్యధికంగా 30.24% సాంఘిక సేవలపై వ్యయం చేసారు. విద్యుత్ పై 23.4%, వ్యవసాయం, నీటిపారుదల పై 18.5%, రవాణా, సమాచారం పై 18.3%, పరిశ్రమలు, ఖనిజాలపై 4.2%, సైన్స్, టెక్నాలజీ మరియు పర్యావరణం పై 2.4% నిధులను కేటాయించారు.

**11వ ప్రణాళిక-పథకాలు :**

**1. జాతీయ ఆహార భద్రతా మిషన్ :**

ఇది 2007లో ప్రారంభించబడిన కేంద్ర ప్రాయోజిత పథకం. వరి, గోధుమ, పప్పుధాన్యాలు, నూనెగింజలు మొదలైన పంటల ఉత్పత్తిలో స్థిరమైన పెరుగుదలను సాధించడం దీని లక్ష్యం. ఈ ప్రణాళికలో 25 మిలియన్ టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి చేయడం ప్రధాన అంశం.

**2. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన :**

ఈ పథకం 4% వార్షిక వ్యవసాయ వృద్ధి రేటును సాధించటానికి 2007లో ప్రవేశపెట్టబడింది. ఈ పథకం వ్యవసాయం మరియు దాని అనుబంధ రంగాలలో పెట్టుబడులను ప్రోత్సహించే కార్యక్రమాల అమలులో రాష్ట్రాలకు విస్తృతమైన సౌలభ్యం మరియు స్వయం ప్రతిపత్తిని అందించింది.

**3. రాష్ట్రీయ స్వాస్థ్య భీమా యోజన :**

ఈ పథకం 2007లో ప్రారంభించబడినది మరియు ఏప్రిల్ 2008లో అమలులోకి వచ్చింది. అసంఘటిత రంగంలో మరియు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కార్మికులు ఈ పథకం పరిధిలోకి వస్తారు. 5గురు సభ్యుల వరకు ఉన్న కుటుంబాలకు కవరేజీ వర్తిస్తుంది. ఈ పథకానికి అర్హులైన వ్యక్తులు ఉచిత వైద్య సదుపాయాలను పొందవచ్చు. ఈ పథకం కింద లబ్దిదారులకు రూ. లక్ష వరకు బీమా కవరేజీ అందించబడుతుంది. తర్వాత దీనిని ఆయుష్మాన్ భారత్‌లో విలీనం చేయడమైనది.

**4. ఆమ్ ఆద్మీ భీమా యోజన :**

ఈ పథకం 2007లో ప్రారంభించబడినది. ఇది ఎల్ఐసి చే నిర్వహించబడుతుంది. తక్కువ-ఆదాయ వర్గాలకు చెందిన ప్రజలకు సామాజిక భద్రత కల్పించే లక్ష్యంతో ప్రారంభించారు. ఈ పథకం మరణం లేదా వైకల్యం వంటి ఆకస్మిక సమస్యలపై ఆరోగ్య భీమా కవరేజీని అందిస్తుంది.

**5. ఉజ్వల పథకం :**

ఈ పథకం 2007లో ప్రారంభించబడినది. వాణిజ్య పరమైన లైంగిక దోపిడీకి సంబంధించి అక్రమంగా రవాణా చేయబడిన బాధితులను నిరోధించడం, రక్షించడం, పునరావాసం కల్పించడం కోసం ఈ పథకం ఏర్పాటు చేయబడినది.

6. 2007, ఫిబ్రవరిలో ఇందిరాగాంధీ జాతీయ వితంతువు ఫించను పథకం, ఇందిరాగాంధీ జాతీయ వికలాంగుల ఫించను పథకం, నవంబరులో ఇందిరా గాంధీ జాతీయ వృద్ధాప్య ఫించను పథకంను ఏర్పాటు చేసారు.

**7. ధనలక్ష్మీ పథకం :** నవంబరు 8, 2008 తర్వాత జన్మించిన ఆడపిల్లందరికీ, ఈ పథకం ద్వారా రూ.5,000ల నగదు ప్రోత్సాహకం అందించబడుతుంది. 6 వారాల నుండి 24 నెలల మధ్య ఉన్న ఆడశిశువులకు రోగనిరోధకత నగదు ప్రోత్సాహకం ఇవ్వబడుతుంది. బాలికల విద్యను ప్రోత్సహించడం ద్వారా బాల్య వివాహాలను తొలగించడానికి ఈ పథకం ప్రారంభించబడినది.

**8. ప్రధానమంత్రి ఉపాధి కల్పనా కార్యక్రమం (ప్రైమ్ మినిష్టర్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ ప్రోగ్రాం - పిఎమ్ఇజిపి) :** నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి భరోసా కల్పించడమే ప్రధాన ఉద్దేశ్యంగా కేంద్ర ప్రభుత్వం 2008లో ప్రవేశపెట్టిన పథకమే పిఎమ్ఇజిపి. స్వశక్తితో నిలబడాలనుకునే నిరుద్యోగులకు ఈ పథకం ద్వారా రూ.1 లక్ష నుండి 50 లక్షల వరకు ఋణాన్ని అందిస్తుంది. ఈ ఋణంలో కేంద్రప్రభుత్వం 35% వరకు రాయితీ ఇస్తుంది. గతంలో నిర్వహించిన ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన, గ్రామీణ ఉపాధి కల్పన పథకాలను కలిపి ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ప్రారంభించటమైనది.

9. 2008లో మోడల్ స్కూల్స్ విధానం, 2009లో రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్, 2009లో సాక్షర భారత్ లాంటి పథకాలు ఏర్పాటయ్యాయి.

**10. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యునిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా - యుఐడిఏఐ) : యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యుఐడిఏఐ)** జనవరి 28, 2009న స్థాపించబడిన ఒక చట్టబద్ధమైన అధికారం. ఈ ప్రాజెక్టుకు అధిపతిగా ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకుడైన నందన్ నిలేకని జూన్ 23న నియమించారు. యుఐడిఏఐ ప్రధాన కార్యాలయం ఢిల్లీలో ఉంది. మహారాష్ట్రలోని నందుర్‌బార్ జిల్లాలోని మారుమూల గిరిజన గ్రామమైన 'తెంబ్లీ'లో సోనియా గాంధీ ఆధార్‌ను ప్రారంభిం చారు. మొదటి 12 అంకెల ఆధార్ నంబర్ 29, సెప్టెంబరు 2010న నందుర్‌బార్ నివాసి 'రజనా సోనావాని'కి జారీ చేయబడినది.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

### డిసెంబర్ 11- 17

- ఇజ్రాయిల్-పాలస్తీనా సమస్యకు శాంతియుత పరిష్కారం కనుగొనడంలో కృషి సాగిస్తున్న డేనియల్ బరెన్‌బోయిమ్, అలీ అబు అవ్వాద్‌లకు 2023 సంవత్సరం ఇందిరాగాంధీ శాంతి బహుమతిని ప్రకటించారు.
- పాకిస్థాన్‌లో 2024 ఫిబ్రవరి 8న సాధారణ ఎన్నికలు నిర్వహించనున్నట్టు పాకిస్థాన్ ఎన్నికల సంఘం ప్రకటించింది.
- సింగపూర్‌లో కరోనా మళ్లీ విజృంభిస్తున్నది.
- యూరోపియన్ పార్లమెంట్ (ఈయూ), సభ్య దేశాలు కృత్రిమ మేధ నియంత్రణకు ప్రపంచంలోనే మొట్టమొదటగా సమగ్ర చట్టాన్ని రూపొందించాయి.
- 2024 మార్చిలో జరుగనున్న రష్యా అధ్యక్ష ఎన్నికల్లో ప్రస్తుత అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్వతంత్ర అభ్యర్థిగా మరోసారి పోటీ చేయనున్నారు.
- మిడిల్ ఈస్ట్‌లో అత్యంత ధనిక, చమురు సంపన్న మైన కువైట్ దేశపు రాజు షేక్ నవాఫ్ అల్-అహ్మద్ అల్-సబా అనారోగ్యంతో ఆయన కన్నుమూశారు.
- యూరోప్‌లోని మాల్టా దేశానికి చెందిన నౌకను .. సొమాలియా పైరేట్స్ హైజాక్ చేశారు. ఆ షిప్‌ను భారతీయ యుద్ధ నౌక ట్రాక్ చేస్తోంది.
- ఉత్తర కొరియా మరోసారి బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించింది.
- ఇరాన్‌ను సందర్శించాలనుకునే భారత పర్యాటకులు ఇక నుంచి వీసా లేకుండానే ఆ దేశాన్ని సందర్శించవచ్చు.
- తాను హిందూనని, పొలిటికల్ కెరీర్ కోసం మతం మారబోనని ఇండియన్-అమెరికన్ వివేక్ రామస్వామి చెప్పారు.
- ఆవు పేడ నుంచి తీసిన లిక్విడ్ బయోమీథేన్‌తో జపాన్ సైంటిస్టులు రాకెట్ ఇంజిన్‌ను విజయవంతంగా నడిపించారు.
- భారత పార్లమెంట్‌లో నిరసనకారులు అలజడి సృష్టించినట్లు అల్బేనియా పార్లమెంట్‌లో ప్రతిపక్ష డెమొక్రటిక్ పార్టీ నాయకులు గులాబీ రంగు పొగ వదిలారు.
- తమ లక్ష్యాల్ని సాధించేవరకు ఉక్రెయిన్‌లో శాంతి స్థాపనకు చోటులేదని రష్యా అధ్యక్షుడు పుతిన్ స్పష్టం చేశారు.
- హమాస్‌తో జరుగుతున్న యుద్ధంలో కాల్పుల విరమణ పాటించాలన్న అంతర్జాతీయ సమాజం కోరికను ఇజ్రాయెల్ తోసిపుచ్చింది.
- రష్యా ప్రతిపక్ష నేత, పుతిన్ ప్రత్యర్థి అలెక్సీ నావల్నీ జైల్లోకనిపించకపోవటంతో ఆందోళన వ్యక్తమౌతోంది
- కొవిడ్ టీకా కొవిషీల్డ్ ఉత్పత్తి చేసే సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ఇండియా సీఈవో అదర్ పూనావాలా లండన్‌లో రూ.1,444 కోట్ల ఖరీదైన భవనాన్ని కొన్నారు
- లెబనాన్‌పై జరిపిన దాడిలో ఇజ్రాయెల్ వైట్ ఫాస్ఫరస్‌ను వినియోగించినట్లుగా వచ్చిన వార్తలపై అగ్రరాజ్యం అమెరికా ఆందోళన వ్యక్తం చేసింది.
- మిస్ ఇండియా యూఎస్ఏ-2023గా రిజుల్ మైనీ నిలిచారు.
- అమెరికాలోని సెంట్రల్ టెన్నెసీ రాష్ట్రంలో తీవ్ర తుఫాన్ల తాకిడికి ఆరుగురు మరణించారు.
- 'ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి (యూఎన్ఎస్సీ)' ఒక పాత క్లబ్ వంటిదని విదేశాంగశాఖ మంత్రి ఎస్ జై శంకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పట్టు కోల్పోతామనే భయంతోనే భద్రతా మండలి సభ్య దేశాలు.. కొత్త దేశాలకు సభ్యత్వం ఇవ్వడం లేదని బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో అన్నారు
- శిలాజ ఇంధనాలకు దూరంగా ఉండాలని కాప్ సదస్సుల్లో ప్రపంచ దేశాలు నిర్ణయించాయి. దుబాయ్‌లో జరుగుతున్న కాప్-28 సమావేశాల్లో మణిపూర్‌కు చెందిన లిసిప్రియా కాంగుజమ్ అనే 12 ఏళ్ల బాలిక అకస్మాత్తుగా చర్చా వేదికపైకి వచ్చి పెట్రోల్, డీజిల్ వంటి శిలాజ ఇంధనాల వాడకానికి వ్యతిరేకంగా నినాదాలు చేసింది. అంతేగాక శిలాజ ఇంధనాలకు వ్యతిరేకంగా వేదికపై ప్లకార్డును ప్రదర్శించింది.
- అంతరిక్షంలో నీటిజాడ కోసం అన్వేషిస్తున్న ఖగోళ పరిశోధకులు భూమిపై ఉన్న మహాసముద్రాలన్నింటి కంటే అతిభారీ వాటర్ రిజర్వాయర్‌ను గుర్తించారు. ఇది అంతరిక్షంలో క్వాసర్ అనే బ్లాక్‌హోల్ చుట్టూ తేలియాడుతున్నట్టు కనుగొన్నారు.
- లఢఖ్ ఎప్పటికీ మాదే అని 'ఆర్టికల్ 370 రద్దు' తీర్పుపై చైనా పేర్కొంది.
- లంక క్రికెట్ జట్టు కన్సల్టెంట్‌గా సనత్ జయసూర్యను నియమించారు. క్రికెటర్లు, కోచ్‌లకు ఆయన సలహాలు, సూచనలు ఇవ్వనున్నాడు.
- రోడ్డు ప్రమాద మరణాలు ప్రపంచవ్యాప్తంగా తగ్గుముఖం పడుతుంటే.. భారత్‌లో మాత్రం ఏటా పెరుగుతున్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా నివేదికలో వెల్లడించింది. 2011-21 మధ్య వ్యవధిలో ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాద మరణాల సంఖ్య 1.25 మిలియన్ల నుంచి 1.19 మిలియన్లకు తగ్గగా, భారత్‌లో మాత్రం 1.34 లక్షల నుంచి 1.54 లక్షలకు పెరిగినట్టు వివరించింది. ప్రపంచ రోడ్డు ప్రమాద మరణాల్లో భారత్ వాటా 11 శాతం నుంచి 13 శాతానికి పెరిగినట్టు తెలిపింది.
- ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ కృత్రిమ మేధ స్టార్టప్ ఎక్స్ఏఐ ఏఐ చాట్‌బాట్ గ్రోక్ సేవలు ఇండియా తో పాటు 46 దేశాల్లో అందుబాటులోకి వచ్చాయి.






## జాతీయం

### డిసెంబర్ 11- 17

- గుజరాత్‌లో కొత్తగా నిర్మించిన ప్రపంచంలోనే అతిపెద్ద కార్పొరేట్ ఆఫీస్ హబ్ అయిన సూరత్ డైమండ్ బోర్స్ భవనాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు. సూరత్‌లోని డైమండ్ రీసెర్చ్ అండ్ మర్కంటైల్ (డ్రీమ్) సిటీలో నిర్మించిన ఈ బిల్డింగ్ ప్రపంచంలోనే అతిపెద్ద కార్యాలయ భవనంగా గిన్నిస్ రికార్డుల్లోకి ఎక్కింది. దాదాపు రూ.3,500 కోట్ల వ్యయంతో 35.54 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ మెగాస్ట్రక్చర్‌లో 9 గ్రౌండ్ టవర్లతో పాటు 15 అంతస్తులు ఉన్నాయి.
- వచ్చే ఏడాది జరుగనున్న జనగణన తర్వాతే మహిళా రిజర్వేషన్లు అమల్లోకి రానున్నాయని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.
- అయోధ్య రామ మందిరాన్ని చేరుకోవాలనుకుంటున్న కోట్లాది మంది భక్తులకు దేశం నలుమూలల నుంచి 1000 రైళ్లను జనవరి 19 నుంచి 100 రోజుల పాటు నడుపుతామని రైల్వే వర్గాలు తెలిపాయి.
- వ్యాధి నిరోధక వ్యవస్థకు దొరక్కుండా వేగంగా వ్యాపించే కొవిడ్ సబ్ వేరియంట్ జేఎన్.1 కేరళలో వెలుగు చూసింది. ఇది బీఏ.2.86 సబ్ వేరియంట్
- ఏదైనా కేసు విషయంలో పాస్‌పోర్టును సీజ్ లేదా స్వాధీనం చేసుకునే అధికారాలు పోలీసులు, క్రిమినల్ కోర్టులకు లేవని కర్ణాటక హైకోర్టు స్పష్టం చేసింది.
- గుజరాత్ కచ్‌లోని భారీ క్రేటర్ ఉల్క ఢీకొట్టడంతో వల్లే ఏర్పడిందని కేరళ యూనివర్సిటీకి చెందిన జియాలజిస్టుల బృందం పరిశోధనలో వెల్లడైంది. భూమిపై మానవ నాగరికత ప్రారంభమైనప్పటి నుంచి భారత్‌లో భారీ క్రేటర్‌ను గుర్తించడం ఇదే తొలిసారని పరిశోధనా బృందం వెల్లడించింది.
- 'కాన్‌స్టిట్యూషన్: చెక్ అండ్ బ్యాలెన్సస్' పేరిట ఇటీవల నిర్వహించిన ఓ సదస్సులో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్ఎఫ్ నారీమన్ గడిచిన ఏడాది కాలంలో జరిగిన నాలుగు కీలక పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేశారు. అవి బీబీసీపై ఐటీ దాడులు, ఎన్నికల కమిషనర్ల నియామకాలను చేపట్టే త్రిసభ్య కమిటీ నుంచి సీజేఐ తొలగింపు, కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ పలు బిల్లులను తన దగ్గరే పెట్టుకోవటం, ఆర్టికల్ 370 రద్దు తీర్పు.




- మైసూర్ ఎయిర్‌పోర్ట్‌కు టిప్పు సుల్తాన్ పేరు పెట్టాలనే ప్రతిపాదన కర్నాటక అసెంబ్లీలో పెను దుమారం రేపింది.
- దేశీయంగా అభివృద్ధి చేసిన హైస్పీడ్ యూఏవీ పరీక్ష కర్ణాటకలోని చిత్రదుర్గలో ఉన్న ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్ నుంచి విజయవంతంగా ప్రయోగించారు.
- ప్రపంచ వ్యాప్తంగా యోగా తరహాలో ఆయుర్వేద ఔషధాలకు కూడా ప్రాచుర్యం కల్పించాలని డీఆర్‌డీవో మాజీ చైర్మన్ జీ సతీశ్ రెడ్డి అన్నారు.
- రాజస్థాన్ నూతన ముఖ్యమంత్రిగా భజన్‌లాల్ శర్మ ప్రమాణస్వీకారం చేశారు.
- గుజరాత్‌లోని సూరత్ ఎయిర్‌పోర్టుకు అంతర్జాతీయ హొదా లభించింది.
- ఉత్తరప్రదేశ్‌లోని శ్రీకృష్ణజన్మభూమి స్థల వివాదానికి సంబంధించి అలహాబాద్ హైకోర్టు ఆదేశాలపై స్టే ఇవ్వడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది.
- డీఎండీకే నూతన ప్రధాన కార్యదర్శిగా ప్రేమలత విజయకాంత్ ఎన్నికయ్యారు.
- మహిళా ఉద్యోగుల నెలసరి దినాలు వేతనంతో కూడిన సెలవుగా ఇవ్వాలన్న ప్రతిపాదనను కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి స్మృతీ ఇరానీ వ్యతిరేకించారు.
- పార్లమెంట్‌లో స్మోక్ బాంబుల అలజడికి ప్రధాన సూత్రధారి లలిత్ ఝాను పోలీసులు అరెస్ట్ చేశారు
- భారత్ అధ్యక్షతన జరిగిన జీ20 సమ్మిట్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.416 కోట్లు ఖర్చు చేసింది.
- అసోంలో హిమంత బిశ్వ శర్మ ప్రభుత్వం మదర్సాల పేరును మిడిల్ ఇంగ్లీష్ స్కూల్స్‌గా మార్చింది
- మహారాష్ట్రలో 2,366 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నట్లు ఆ రాష్ట్ర అసెంబ్లీలో మంత్రి అనిల్ భాయిదాస్ పాటిల్ ప్రకటించారు.
- భారత్‌లో సరోగసిని ప్రోత్సహించకూడదని ఢిల్లీ హైకోర్టు అభిప్రాయపడింది.
- పాత పెన్షన్ పథకం (ఓపీఎస్) వల్ల అభివృద్ధి కుంటుపడుతుందని రిజర్వు బ్యాంకు హెచ్చరించింది.
- తమ రాష్ట్ర అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవద్దని మణిపూర్ సీఎం బీరేన్ సింగ్ మిజోరం సీఎం లాల్‌దుహోమాకు సూచించారు.
- మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా మోహన్ యాదవ్, ఛత్తీస్‌గఢ్ సీఎంగా విష్ణు దేవ్ సాయ్ ప్రమాణ స్వీకారం చేశారు.
- జమ్మూ కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ (రెండవ సవరణ) బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.
- టిబెటన్ ఆధ్యాత్మిక గురువు, 14వ దలైలామా టెన్జిన్ గ్యాట్సో 13 ఏళ్ల తర్వాత సిక్కింను సందర్శించారు.
- జమ్మూకశ్మీర్‌లో ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది.
- రంజాన్ మాసంలో ముస్లింలు ఇచ్చే ఇఫ్తార్ విందుకు యునెస్కో (ఐక్యరాజ్యసమితి విద్య, శాస్త్రీయ, సాంస్కృతిక సంస్థ) గుర్తింపు లభించింది.

## రాష్ట్రీయం

- దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీలో కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌కి ముఖ్యఅథితిగా రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా యువ పైలెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పిలాటస్ పీసీ-7 ట్రైనింగ్ ఎయిర్ క్రాఫ్ట్, సుఖోయ్-30, సారంగ్ హెలిక్యాప్టర్లతో విన్యాసాలు ప్రదర్శిస్తున్నారు
- ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు
- అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష హొదాను భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) దక్కించుకున్నది.



- కశ్మీర్ వ్యాలీలో అరు దైన వన్య ప్రాణిగా గుర్తింపు ఉన్న రెడ్ స్టాగ్(హంగుల్) జింకలపై హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యూలార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) సంతానోత్పత్తిని పెంచేందుకు అధ్యయనం చేస్తోంది.
- ములుగు జిల్లా తాడ్వాయి మండలం మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న దేవునిగుట్టపై టఫోనీల (తేనెటీగల గూడులాంటి గుహలు)ను కనుగొన్నట్టు చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్‌రెడ్డి తెలిపారు.
- చోరీకి గురైన/తప్పిపోయిన ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో దేశ వ్యాప్తంగా తెలంగాణ మొదటి స్థానంలో నిలిచింది
- పోలీసు పోస్టుల నియామక ప్రక్రియలో ఎన్సీసీ కోటా నిబంధనలను సవరిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను హైకోర్టు సమర్థించింది.
- పోచంపల్లి ఇక్కత్ చేనేత ఉత్పత్తికి భౌగోళిక గుర్తింపును మరో పదేండ్లకు పునరుద్ధరించారు.
- ఏడాదిలోపు రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ స్పష్టం చేశారు.
- మహాలక్ష్మి పథకం లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సబ్సిడీకి సంబంధించి రూ.374 కోట్లను ఆర్టీసీకి బదిలీచేస్తూ ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క సంతకం చేశారు
- వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్ తెలంగాణ రాష్ట్ర శాసనసభకు నూతన స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- ప్రార్థనా స్థలాల వద్ద లింగ వివక్ష చూపరాదని, దేవుని ముందు స్త్రీ, పురుషులందరూ సమానమేనని మసీదుల్లోకి మహిళలను అనుమతించాలి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు పేర్కొన్నది.
- ప్రజాదర్బార్‌ను ఇక నుంచి ప్రజావాణిగా పిలవాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు.
- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పదవికి జనార్దన్‌రెడ్డి రాజీనామా చేశారు.
- రాష్ట్ర ఆర్థిక శాఖ రూపొందించిన 'తెలంగాణ స్టేట్ ఎట్ ఏ గ్లాన్స్' అనే పుస్తకాన్ని మంత్రి భట్టి విక్రమార్క ఆవిష్కరించారు.
- పశ్చిమ గోదావరి జిల్లా ఉండి మండలం చెరుకువాడలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతి చెందారు.
- సామాజిక పెన్షన్లను రూ.3 వేలకు పెంచుతూ ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది.
- తిరుమల తిరుపతి దేవ స్థానానికి వస్తున్న నిధుల నుంచి తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌కు ఒక శాతం నిధులు (100 కోట్లు) బదిలీ చేయ డాన్ని ఏపీ హైకోర్టు తప్పు పట్టింది.